నవతెలంగాణ
మనసున్న తెలుగు దినపత్రిక

నల్లగొండ

గురువారం | సెప్టెంబర్ 26 , 2024 | www.navatelangana.com

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

- విచారించి చర్యలు తీసుకుంటాం-తహసీల్దార్



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణ శివారులో ఉన్న ప్రభుత్వ భూమిని మంగళవారం రాత్రి దున్నేసి వరి నాటు వేయగా, బుధవారం విషయం తెలుసుకున్న మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, రూరల్ పోలీస్ సీఐ కె.వీరబాబు పోలీస్, రెవిన్యూ సిబ్బందితో కలిసి ట్రాక్టర్‌తో దున్నేసి ధ్వంసం చేశారు. సర్వే నంబర్ 626లోని సుమారు 20 గుంటల భూమి ప్రభుత్వానికి చెందినది. దాన్ని ఆక్రమించుకుందామనే ఆలోచనతో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే వరి నాటు వేశారని తహసీల్దార్ తెలిపారు. ఎవరు చేశారనేది విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు ఎవరు ప్రయత్నించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఉన్నారు.

వర్షానికి కూలిన ఇంటి పైకప్పు

నవతెలంగాణ -దేవరకొండ



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇంటి పైకప్పు కూలిన సంఘటన మంగళవారం రాత్రి మండలంలోని తాటి కోల్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఫేక్ దస్తగిరి ఇల్లు పాతది కావడంతో వర్షాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని దాని వెనక ఉన్న గదిలో నిద్రపోయారు. ఇంటి ముందు గది పైకప్పు కూలడం ప్రమాదం తప్పిందని దస్తగిరి తెలిపారు. పాత ఇండ్లల్లో, శిథిలా వ్యవస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు ఉండవద్దని గ్రామ కార్యదర్శి నరసింహమూర్తి తెలిపారు. ఇంటి పైకప్పు కూలిన విషయంపై పైఅధికారులకు తెలియజేసినట్టు తెలిపారు.

యువతిపై లైంగికదాడి, హత్య చేసిన నిందితుల అరెస్ట్

- రెండు బైకులు, సెల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాజశేఖర్‌రాజు

నవతెలంగాణ-మిర్యాలగూడ



యువతిపై లైంగికదాడి చేసి హత్య చేసిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు బుధవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆయన వివరాలను వెల్లడించారు. దామచర్ల మండలం పుట్టలగడ్డ గ్రామ శివారులో వ్యవసాయ పొలంలో ఈనెల 14న చెట్టుకు ఉరేసుకొని ఉన్న యువతి శవం గుర్తించి విచారణ చేపట్టాం. పుట్టలగడ్డకు చెందిన రూపావత్ నాగు, మంగలి తండకు చెందిన భూక్య మౌనికలు ప్రేమించుకున్నారు. పెండ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి నమ్మించి శారీరకంగా మౌనికను వాడుకొని పెండ్లి చేసుకోకుండా నిరాకరిస్తూ వచ్చాడు. ఈనెల 14న మౌనిక పుట్టలగడ్డకు వెళ్లి తనను పెండ్లి చేసుకోవాలని నాగుపై ఒత్తిడి తీసుకొచ్చింది. దీంతో ఊర్లో పరువు పోతుందని భావించి నాగు అతని భావ క్రాంతి, తల్లి బుజ్జి మౌనికను గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలోకి తీసుకెళ్లారు. అక్కడ నాగు ,అతని భావ క్రాంతి ఇద్దరు మౌనికను తీవ్రంగా కొట్టి, ఒకరి తర్వాత ఒకరు లైంగికదాడి చేశారు. ఆ సమయంలో బుజ్జి రోడ్డుపై కాపలా కాసింది. లైంగికదాడి చేసిన తర్వాత ముగ్గురు కలిసి మౌనిక గొంతు నుమిలి హత్య చేశారు. ఆమె చున్నీతో చెట్టుకు ఉరేసి ఆత్మహత్యగా చిత్రీకరించారు. మృతురాలి సోదరి బుక్యా సోనియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముగ్గుర్ని అరెస్టు చేశారు. ఈ కేసులో అనుమానితులుగా ఉన్న రూపావత్ చందు, రూపావత్ రంగ, బాష్యా, మణి, రూపావత్ శ్రీరామ్ లపై లోతుగా విచారిస్తున్నామని తెలిపారు. అరెస్టు అయిన ముగ్గుర్ని తిరిగి కస్టడీకి కోరుతామని చెప్పారు. వీరి వద్ద రెండు మోటార్ సైకిళ్ల, రెండు సెల్ ఫోన్లు, చున్ని స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. ఎస్పీ శరత్‌చంద్ర ఆదేశాల మేరకు సీఐ వీరబాబు ఆధ్వర్యంలో కేసును ఛేదించామని తెలిపారు.



మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎన్ఎంఆర్ ఫిక్స్‌డ్‌పే డైలీ వేజ్ తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపల్ కార్పొరేషన్ లలో సుమారు 65 వేల మంది శానిటేషన్, వాటర్ సప్లై, ట్రాక్టర్ డ్రైవర్ ,ఎలక్ట్రిసిటీ డంపింగ్ యార్డ్స్ ,పార్కుల నిర్వహణ తదితర విభాగాలలో పనిచేస్తున్నారన్నారు. పర్మినెంట్ ,కనీస వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి ప్రభుత్వ సంక్షేమాలు, కార్మికులకు రక్షణ సదుపాయాలు కల్పించడం లేదన్నారు. రాత్రిపూట పనిచేసే సమయాల్లో అతివేగంగా వచ్చే వాహనాల కింద పడి ప్రమాదాల్లో మరణిస్తున్నారన్నారు. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 అమలు చేయాలని ,వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు, వృత్తి నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా, డ్రైవర్లుగా ,శానిటరీ ఇన్స్పెక్టర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27, 28 తేదీలలో అన్ని మున్సిపాలిటీల ఎదుట ధర్నా చేసి కమిషనర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని, అక్టోబర్ 8న హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, నల్లగొండ, హాలియా, చండూర్, మిర్యాలగూడ, చిట్యాల మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మున్సిపల్ కార్మికులు పెరికృష్ణ, పేర్ల సంజీవ, కత్తుల సైదులు, నల్లగంటి లింగస్వామి, సయ్యద్ హుస్సేన్, వెంకటయ్య, జానీ బాబా , మాచర్ల సైదులు, చిక్కుళ్ళ రాములు, రజిత, బాకీ అండాలు, కత్తుల కృష్ణవేణి, దాసరి లక్ష్మమ్మ, మేడి శోభ, నరేష్, కిషన్ ,లింగయ్య, నరసింహ, నాగరాజు, ఎల్లమ్మ, శ్రీనివాస్, రమేష్, సుగుణమ్మ ,సుజాత, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులను గెలిపించిన శ్రీలంక ప్రజలకు నీరాజనాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-చండూరు

శ్రీలంకలో కమ్యూనిస్టులకు అఖండ మెజార్టీ చేకూర్చి అధికారంలోకి తీసుకొచ్చిన శ్రీలంక ప్రజలకు నీరాజనాలు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం గట్టుపల్ మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ 21వ మహాసభ నిర్వహించారు. పార్టీ జెండాను సీనియర్ నాయకులు టి.గోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తప్పుడు ఆర్థిక విధానాలతో శ్రీలంక ప్రజల జీవితాలను కష్టాల్లోకి, కడగండ్లకు గురిచేసిన గత ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, మార్క్సిస్టు విధానాల వల్ల వారి బతుకుల్లో మార్పు వస్తుందని గొప్ప ఆశ భావంతో మార్క్సిస్టు నాయకుడైన అనురకుమార దిసనాయకేను గెలిపించారన్నారు. శ్రీలంకలోప్రజల తీర్పు చాలా సంతోషకరమన్నారు. దేశంలో బీజేపీ అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలపెరిగి ప్రజలకు మోయలేని భారంగా తయారైందన్నారు. నిరుద్యోగం ఎన్నడూ లేనివిధంగా9.2 శాతానికి పెరిగిందన్నారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మిగిలిన వాటిని కూడాఅమలు చేయాలన్నారు.రెండు లక్షల రుణమాఫీ అందరికీ వర్తింపజేయాలని, పంటల బీమా పథకానికి చెల్లించాల్సిన ప్రీమియంని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. జమిలీ ఎన్నికల విధానం రాజ్యాంగ స్ఫూర్తికివిరుద్ధమని, దేశంలో ఐక్యతకు ఫెడరల్ స్ఫూర్తికి విఘతం కలిగే అవకాశముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండ శ్రీశైలం, గట్టుప్పల మండల కార్యదర్శికర్నాటి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులుచాపల మారయ్య, చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, గట్టుపల మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, గ్రామ శాఖ కార్యదర్శిటేకుమెట్ల కృష్ణ, పార్టీ నాయకులు పెట్టుగల అబ్బయ్య, పడసబోయిన యాదగిరి, సిక్కుల సైదులు, బుచ్చయ్య, దాసరి నరసింహ, బి.పుల్లయ్య, వరికుప్పల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



దసరా నాటికి ఇందిరమ్మ ఇండ్లు

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవ తెలంగాణ -నకిరేకల్

అర్హులైన పేదలకు దసరా నాటికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నారని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఐశ్వర్య సాయి కళ్యాణ మండపంలో నకిరేకల్, చిట్యాల మండలాలకు చెందిన 59 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను డిజిటల్ కార్డులుగా తీసుకురానుందన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జమీరుద్దీన్, పీఏసీఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వర్లు మునిసిపాలిటీ ఇన్‌చార్జి చైర్మెన్ మురారి శెట్టి ఉమారాణి, రెవిన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

1న ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం

- పోస్టర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అక్టోబర్ 1న నిర్వహించనున్న ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణ చంద్ర తన ఛాంబర్లోవయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నేటి నుండి 5రోజుల పాటు కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 6న క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 27న హక్కుల గురించి అవగాహన కార్యక్రమాలు, మారతాన్ వాక్ నిర్వహించనున్నట్టు తెలిపారు. 28న తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం 2007 పైన జిల్లా స్థాయిలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. 29న జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లోనూ సర్పంచులకు గ్రామస్థాయి అధికారులకు తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం 2007 గూర్చి , 30న గ్రాండ్ పేరెంట్స్ డే అన్ని అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఒకటో తేదీన 10 గంటలకు సమావేశంనిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సక్కుబాయి, జిల్లా సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున్, శ్రీనివాసరెడ్డి, మునగాల నాగిరెడ్డి, భీమనపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మయ్య మృతికి ఐలు నల్లగొండ జిల్లా కమిటీ సంతాపం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

సీనియర్ న్యాయవాది ఐలు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కేంద్ర కమిటీ సభ్యులు, బోడిగే లక్ష్మయ్య మృతికి ఐలు నల్లగొండ జిల్లా కమిటీ సంతాపాన్ని తెలిపింది. లక్ష్మయ్య భౌతికకాయాన్ని నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల శంకరయ్య సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల హక్కుల కోసం, వారి సమస్యల సాధన కోసం అనేక పోరాటంలో పాల్గొని రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కేంద్ర కమిటీ సభ్యునిగా కమిటీలు ఇచ్చిన పిలుపుల్లో పాల్గొని సమరశీల పోరాటాలు నడిపిన వ్యక్తి చని పోవడం న్యాయవాదులకు తీరని లోటన్నారు. వారి భౌతికకాయాన్ని బీబీనగర్ ఏయిమ్స్‌కు అప్పగించడం గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్సాజి, బ్రహ్మచారి, భీమార్జున్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హాలియా మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా చంద్రశేఖర్ రెడ్డి

- వైస్ చైర్మెన్‌గా చంద్రశేఖర్‌యాదవ్



నవతెలంగాణ-హాలియా

హాలియా మార్కెట్‌కమిటీ చైర్మెన్‌గా పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, తిరుమలగిరిసాగర్ మండలం బోయగూడెం గ్రామానికి చెందిన కాలసాని చంద్రశేఖర్‌యాదవ్ వైస్‌చైర్మెన్‌గా నియమితులైనట్టు ప్రభుత్వ అదనపు కార్యదర్శి సరితరాణి ఉత్తర్వులో పేర్కొన్నారు. డైరెక్టర్లుగా గుండెబోయిన లక్ష్మయ్య, రావులపాటి శంకర య్య, గౌస్ బాబా, సజ్జల రఘుపతి రెడ్డి, మోసంగి వెంకటేశ్వర్లు బోర్ల ఈద య్య, ఆంగోతు పాండు నాయక్, శాగం మంగమ్మ, రమావత్ రాములు, ఊరే వెంకన్న, చిట్టిపోలు యశ్వంత్, వీరమల్ల శ్రీనివాస్, పెద్దవూర ప్యాక్స్ చైర్మెన్ ఎన్నికయ్యారు. మార్కెట్ కమిటీ చైర్మెన్‌నియామకంపై గత కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే. తమ ఎన్నిక పట్ల సహకరించిన పెద్దలందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

పెండింగ్ పనులను ప్రాధాన్యతక్రమంలో పూర్తి చేయాలి

- ఉదయ సముద్రం సర్వేకు ప్రత్యేకించి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలి
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వివిధ ప్రాజెక్టుల కింద భూ సేకరణ, పునరావాస కేంద్రాల పనులకు సంబంధించిన పెండింగ్ పనులను ప్రాధాన్యత క్రమంలో విభజించుకొని పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. అన్ని ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలన్న మంత్రుల ఆదేశాల మేరకు బుధవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పునరావాస కేంద్రాలు, భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా ప్రాజెక్టుల కింద రిజర్వాయర్లు తదితరచోట్ల ఆర్ అండ్ ఆర్ పనులు, అలాగే భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని వేగవంతం చేయాలని చెప్పారు. ఉదయ సముద్రం సర్వేకు ప్రత్యేకించి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడిని ఆదేశించారు. డిండి బాలెన్సింగ్ రిజర్వాయర్ పెండింగ్ అవార్డు పనులను పూర్తి చేయాలని, అదేవిధంగా పెండ్లిపాకల కింద పెండింగ్ లో ఉన్న భూసేకరణను సైతం త్వరగా పూర్తి చేసి అవార్డు పాస్ చేయాలని చెప్పారు . అంతేకాక గొట్టిముక్కల కింద అవార్డు పాస్ చేయడం జరిగిందని, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వల కింద చెల్లింపులు చేయాల్సినవి వెంటనే చేయాలని, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అవార్డు పాస్ చేయాలని, జాతీయ రహదారి కింద భూములు కోల్పోయిన వారికి నష్ట పరిహారం త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎఫ్ఓ రాజశేఖర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్,ఆర్డీవోలు, ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు మిల్లర్లు సిద్ధంగా ఉండాలి

ఈ సంవత్సరం వానకాలం ధాన్యం కొనుగోలుకు మిల్లర్లు సిద్ధం కావాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. బుధవారం తన చాంబర్లో రైస్ మిల్లర్లతో వానాకాలం ధాన్యం కొనుగోలు, కష్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) పై సమీక్ష నిర్వహించారు. నల్గొండ జిల్లాలో కష్టం మిల్లింగ్ రైస్ ఇప్పటివరకు 90శాతం పూర్తయిందని, తక్కిన 10 శాతాన్ని ఈ వారం రోజులలో పూర్తి చేయాలని, లేనట్లయితే పూర్తి చేయని వారిని డిఫాల్టర్లుగా గుర్తించి వచ్చే సీజన్లో ధాన్యం కేటాయింపు చేయడం జరగదని స్పష్టం చేశారు. రానున్న సీజన్లో సన్నధాన్యం సైతం కొనుగోలు చేసేందుకు మిల్లర్లు సిద్ధం కావాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్ ,నల్గొండ రైస్ మిల్లర్ల జిల్లా సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

- **నల్గొండ కలెక్టరేట్ :** వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను నేడు ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్ లో ఉన్న చాకలి కమ్యూనిటీ హాల్లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని బీసీ సంక్షేమ సంఘం నాయకులు, చాకలి సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని పేర్కొన్నారు.
- **మిర్యాలగూడ :** పరిసరాల పరిశుభ్రత పాటించాలని అంగన్వాడీ సూపర్‌వైజర్ సిహెచ్ .పద్మ కోరారు. బుధవారం సీతారాంపురం సెక్టార్ పరిధిలోని సీతారాంపురం1-3 అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సిహెచ్.చంద్రకళ, ఆశావర్కర్ నాగమణి, గర్భిణులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.
- **చండూరు :** తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అందుతుందని ఐసిడిఎస్ ఎసిడిపిఓ వెంకటమ్మ , సూపర్వైజర్ యాదమ్మలు తేలపారు. 7వ నెల నుండి పాలతో పాటు అదనపు ఆహారం అందించాలని అన్నారు. గట్టుప్పల్ కేంద్రంలో బుధవారం పోషణ్ మాసంలో భాగంగా కిషోర్ బాలికలకు రక్తహీనత పై అవగాహన కల్పించారు. అనంతరం ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలకు అదనపు పోషకాహారం ఇవ్వాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, స్కూల్ హెడ్మాస్టర్, పల్లె దవాఖాన సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశాలు ,తల్లులు పాల్గొన్నారు.

  కిషోర బాలికలు రక్తహీనతను నివారించుకోవడానికి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారి లావణ్య, ఏసీడీపీఓ వెంకటమ్మ అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారంగట్టుప్పల్లో ని జెడ్పీహెచ్ఎస్ స్కూల్లో మహిళలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యాదమ్మ లు, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.
- **శాలిగౌరారం :** మండలంలోని వల్లాల ఆదర్శ పాఠశాలలో పాల్ రెడ్డి ఫౌండేషన్ బాధ్యులు రాంరెడ్డి బుధవారం విద్యార్థులకు ఎన్ఎమ్ఎమ్ఎస్ కు సంబంధించి మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షలో మంచి ర్యాంకులు తెచ్చుకుని తద్వారా పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలోఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి , డిఈ వెంకటేశ్వర్లు ,పాఠశాల స్టాఫ్ సెక్రటరీ సత్యనారాయణ, ఎంపిడీవో, జ్యోతిలక్ష్మి, డి.ఈ వెంకటేశ్వర్లు, ఏ.ఇ వెంకయ్య, దాత రాంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- **చండూరు :** జనసంఘ్ వ్యవస్థాపకులు, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలపే బేధవానం స్థానిక మున్సిపల్ కేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, సీనియర్ నాయకులు మంచుకొండ రామ్మూర్తి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి, రాష్ట్ర స్టడీ సర్కిల్ భూతరాజు శ్రీహరి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పేర్ల గణేష్, ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు సోమ శంకర్, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి సామ వెంకట్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి శివ,తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులు సామూహిక సెలవులు

- సబ్ కలెక్టర్ ఎదుట నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ



గ్రామపంచాయతీ ఎన్నికలపై బుధవారం ఏర్పాటు చేసిన సమావేశానికి కార్యదర్శులు దూరంగా ఉన్నారు. డివిజన్ పరిధిలోని పంచాయతీ కార్యదర్శుల సమావేశాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు స్థానిక ఎఆర్సి గార్డెన్స్ లో ఏర్పాటు చేశారు. సమావేశానికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ అధికారులు హాజరు కాగా డివిజన్ వ్యాప్తంగా ఉన్న కార్యదర్శులందరు వచ్చారు. వచ్చిన వారు తమ కార్యదర్శిని సస్పెండ్ చేశారని జిల్లా వ్యాప్తంగా 850 మంది కార్యదర్శులు నిరసనగా సామూహిక సెలవులో ఉన్నామని పాల్గొనలేమని తమ గోడు వినిపించారు. పంచాయతీల్లో నిధులు లేకున్న అప్పులు చేసి పారిశుధ్యం, తాగు నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ చేస్తున్నామని ఆర్థికంగా ఇబ్బందుల పాలై, మానసికంగా క్షోభ అనుభవిస్తున్నమని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్తా చెదారం తొలగించేందుకు ట్రాక్టర్ ఉన్న డీజిల్ కు పైసలు లేవన్నారు. తమకు రూ.30వేలు జీతం వస్తున్న అందులో నుండి ఖర్చు చేశామని, అయినా పనులు చేయడం లేదని ఆరోపణలు ఎదుర్కొంటున్నామని, సస్పెన్షన్ లకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సావధానంగా విన్న సబ్ కలెక్టర్ అమిత్ ప్రభుత్వానికి కార్యదర్శుల సమస్య నివేదిస్తామని పేర్కొన్నారు. తమ కార్యాలయంలో సమస్యలపై చర్చించుదామని వారికి తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎస్.హరిబాబు, డిఎల్పిఓ రాఘవరావు, ఎంపీడిఓలు ఎం.శేషగిరిశర్మ, శారద, కృష్ణమూర్తి, పద్మ, ఎంపీఓ రమేష్, శౌకత్ అలీ పాల్గొన్నారు.

అట్టహాసంగా ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-పెద్దవూర



మండల పరిధిలోని గల పులిచర్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహిస్తున్న బుధవారం 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మండల విద్యాధికారి తరిరాము, తిరుమల గిరి సాగర్ ఎంఈఓ శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. మండల వ్యాప్తంగా గల అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు సంబంధించి 6-10 తరగతి అభ్యసిస్తున్న విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అండర్-14 మరియు అండర్-17 విభాగాలలో కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ తదితర క్రీడల టోర్నమెంట్ కమ్ సెలక్షన్ విధానంలో ఎంపిక పోటీలు జరుగుతాయని మండలం స్కూల్ గేమ్స్ కోఆర్డినేటర్ లెనిన్ బాబు తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 27, 28, తేదీల్లో హాలియాలో జరిగే నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల ఎంపికల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఉపాధ్యాయులు సుదర్శన్, రామాంజి రెడ్డి,లక్ష్మిప్రభ, మురళి, రామయ్య, శివరాం, కళాచారీ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ 3 , 5 సెమిస్టర్ల పరీక్షా ఫీజు అక్టోబర్ 17 లోగా చెల్లించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ 3, 5సెమిస్టర్ రెగ్యులర్ విద్యార్థులు తమ పరీక్షా ఫీజులను అక్టోబర్ 17 లోగా చెల్లించాలని సీఓఈ డా.ఉపేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. రూ.100 ఆలస్య రుసుంతో అక్టోబర్ 19 వరకు చెల్లించవచ్చునని పేర్కొన్నారు.

శ్మశానవాటికల్లో నీడనిచ్చే మొక్కలు నాటాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లోనూ ఉన్న శ్మశానవాటికల్లో పిచ్చి మొక్కలు, కంప చెట్లు తొలగించి నీడనిచ్చే మొక్కలు నాటాలని ఎంపీడీఓ ఉమాదేవి ఆదేశించారు. బుధవారం మండలం కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పారిశుధ్య లోపం కారణంగా డెంగ్యూ, చికెన్ గున్యా మలేరియా వంటి జ్వరాలు వ్యాపించే అవకాశముందని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మండలం లోని ఉన్నత పాఠశాలల్లో, వర్మీ కంపస్టు షెడ్ల పక్కన, మొక్కలు నాటాలని తెలిపారు. పల్లె ప్రకృతి వనాల్లో ఖాళీ స్థలం ఉంటే మొక్కలు నాటాలన్నారు. అంగన్వాడీ పాఠశాలలు పరిశీలించాలని ,వన మహోత్సవం కిందపెంచిన మొక్కలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం | సెప్టెంబర్ 26, 2024 | www.navatelangana.com

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రమీలకు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలంలోని అనాజిపురం మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తించి ఇటీవల బదిలీపై వెళ్తున్న ప్రమీలకు బుధవారం ఘనసన్మానం చేసి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నకిరేకంటి రవి మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులకు సమాజంలో గొప్ప గౌరవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే చోట ఉండాలి :సీఈఓ

నవతెలంగాణ-మోతే



కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకేచోట ఉండాలని జడ్పీ సీఈఓ అప్పారావు అన్నారు బుధవారం మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛత %ప్రజ% సేవ కార్యక్రమంలో భాగంగాఆయా గ్రామ పంచాయతీ గ్రామ కార్యదర్శిలకు వైద్య పరీక్షలు చేయించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులను ఘనంగా సన్మానించారు అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు గ్రామ కార్యదర్శుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలన్నారు మరుగుదొడ్ల దరఖాస్తుల కోసం లబ్ధిదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిపిఓ నారాయణరెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ సీతారాం నాయక్ ఎంపీడీవో ఆంజనేయులు సూపర్డెంట్ విజయలక్ష్మి గ్రామ కార్యదర్శిలు సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూమ్ ఇండ్లకేటాయింపులో ఆలస్యం

- ఇబ్బందుల్లో 804 మంది లబ్దిదారులు
- డ్రా పూర్తయినా ఇండ్లు మంజూరు కాలేదు... లబ్దిదారుల ఆవేదన
- 10 నెలలుగా ఇండ్ల కోసం ఎదురుచూపులు... లబ్దిదారుల నిరసనలు

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలో అర్హులైన 804 లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేందుకు 10 నెలల కిందట డ్రా నిర్వహించారు. అయితే ఇప్పటి వరకు వీరికి ఇండ్లను కేటాయించకపోవడంతో లబ్దిదారులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ప్రభుత్వం డబుల్ బెడ్రూం పథకాన్ని పేద ప్రజలకు ఇండ్లు అందించేందుకు తెచ్చినప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం, పథకం అమలులో ఉన్న సాంకేతిక సమస్యల కారణంగా కేటాయింపు ప్రక్రియలో సమస్యలు ఎదురవుతుండటంతో లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇది పది నెలల కంటే ఎక్కువ కాలంగా జరుగుతోంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగాఇండ్ల కేటాయింపు ఆలస్యం అవుతోందని పలువురు లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని పేద ప్రజలకు ఇళ్లు కల్పించడానికి ప్రారంభించినప్పటికీ, కేటాయింపుల్లో పొలిటికల్ ఒత్తిళ్లు, సాంకేతిక కారణాలు ,పథకం అమలులో ఉన్న ఆటంకాలు లాంటి విషయాలు తలెత్తుతున్నాయి. లబ్దిదారులు సకాలంలో ఇళ్లు అందుకోవాలన్న ఆశతో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ఇండ్లు అప్పగించకుండా ప్రభుత్వం ఆలస్యం చేస్తుండటంతో లబ్దిదారులకు నిరాశకు గురిచేస్తోంది.ఇండ్ల కేటాయింపు విషయంలో అధికారులను సంప్రదిస్తే, సాంకేతిక పనులు ఇంకా పూర్తి కాలేదని చెబుతున్నారని లబ్దిదారులు పేర్కొంటున్నారు.

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో....

అధికారులు హడావుడిగా లక్కీ డ్రా తీసి 804 మంది లబ్దిదారులను గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎంపిక చేసి పట్టాలు పంపిణీ చేశారు.దీంతో ఆనాడు లబ్దిదారులు ఎంతో ఆనంద పడ్డారు. ఇందులో కేసారంలోని పేజ్ 1 లో 384,పేజ్ 2 లో 480,గాంధీ నగర్ లో 75 డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు.కాగా కేవలం ఫెస్1లో 384 ఇండ్లు మాత్రమే పూర్తి అయ్యాయి.అదేవిధంగా ఫెస్ 2 లో ఉన్న 480 ఇండ్ల నిర్మాణం పూర్తి అయినప్పటికీ ఇంకా ఎలాక్ట్రిసిటీ,నీటి సరఫరా ఏర్పాట్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. ఇప్పటికే కలెక్టర్ తేజస్ నందలాల్ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. కాంట్రాక్టర్లు పనులు చేపట్టాలని ఆదేశించారు.కాగా గత కొన్ని రోజులుగా పనులు చేపడుతున్నారు.కానీ పనులు మాత్రం నత్తనడకన సాగుతుండడంతో లబ్దిదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పిదాలతో ప్రస్తుత అధికారులు లబ్దిదారులకు ఇండ్లు పంపిణీ చేయలేక తలలు పట్టుకుంటున్నారు.కాగా ఇటివలే 804 మంది లబ్దిదారులు తమకు ఇండ్లు కేటాయించాలని కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.అదేవిధంగా రోడ్ల పై నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. ఇండ్లను పనులు మిగిలి ఉన్నాయని అవి పూర్తి చేసి ఇస్తామని చెప్పి ఆరు నెలలు అవుతున్నా నేటికి ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు.

లబ్దిదారుల నిరసన ప్రదర్శనలు....

ఇండ్లను కేటాయించాలంటూ లబ్దిదారులు ఆరు నెలల నుండి జిల్లా కేంద్రంలో పలు రకాలుగా ఆందోళనలు చేపట్టారు. ఇందులో పలు మార్లు కలెక్టర్, ఆర్డీవో సంబంధిత అధికారులను కలిసి తమకు ఇచ్చిన పట్టాలు చూపుతూ ఇండ్లను పంపణి చేయాలని మొర పెట్టుకున్నారు. అదేవిధంగా ధర్నాలు, రాస్తారోకోలు, ముట్టడి లాంటి ఆందోళన చేపట్టారు. ఇదిగాక పలు మార్లు వీరిని పోలీసులు అరెస్టు చేసి అనంతరం విడిచి పెట్టారు. ఇలా ఎన్ని రకాలు గా నిరసన ప్రదర్శనలు నిర్వహించిన అధికారులలో మాత్రం స్పందన్న కరువైందని వారు ఆవేదన వ్యక్తంచేశారు.తామంతా నిరుపేదలమని సొంత ఇండ్లు లేక అద్దెలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని లబ్దిదారులు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కొందరు పాత ఇండ్లలో ఉంటూ అవి కూలి పోవడంతో నిరాశ్రయులుగా మారాడం జరిగిందని పేర్కొంటున్నారు. అర్హులైన నిరుపేదలకు పట్టాలు ఇచ్చి అలాట్మెంట్లు ఎందుకు చేయడం లేదని అధికారులను నిరసన ప్రదర్శనలలో వారు ప్రశ్నిస్తున్నారు. లబ్దిదారులంతా పార్టీలకతీతంగా ఉన్నారని వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమకు డబుల్ బెడ్రూం ఇండ్లు అలాట్మెంట్ చేసి న్యాయం చేయాలని లేని పక్షంలో ఆత్మహత్యలు చేసుకునేందుకు కూడా మేము వెనుకాడబోమన్నారు.రెండు రోజుల్లో ఇండ్లు అలాట్మెంట్ ఇవ్వని పక్షంలో మూడోరోజు తాళాలు పగలగొట్టి గృహప్రవేశాలు చేస్తామని లబ్దిదారులు హెచ్చరిస్తున్నారు.

శిథిలావస్థకు చేరుతున్న ఇండ్లు

వాస్తవ పరిస్థితి చూస్తే గడిచిన ఆరేండ్లలో కేసారం లోని పేజ్ 1 384 పూర్తయ్యాయి. మిగిలిన గాంధీనగర్లో 48 ఇండ్ల పనులు ప్రారంభించగా 28 ఇండ్ల పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. 20 ఇండ్లు నేటికీ పిల్లర్ల స్టేజీలోనే ఉన్నాయి. ఇంకా 27 ఇండ్లు పనుల ప్రారంభానికి నోచుకోలేదు. కేసారం పేజ్ 2 లో నిర్మిస్తున్న 480 ఇండ్ల పనులు ఇప్పటివ రకు 80 శాతమే పూర్తయ్యాయి. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఏడాది కింద పనులను ఆపేశారు. దీంతో ఇండ్లు పూర్తి కాకపోవడంతో లబ్దిదారులకు ఎలా ఇండ్లు పంపిణీ చేయాలో అర్థం కాక అధికారులు అయోమయానికి గురవుతున్నారు. ఇక కేసారం పేజ్ 1 లో పూర్తి అయిన 384 ఇండ్ల లలో కొన్నింటికి తలుపులు, కిటికీలు సరిగ్గా లేకపోవడంతో పాటు ఇక్కడ వీటికి రక్షణ కొరవడింది.అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలు ఇక్కడ నిత్యం కొనసాగుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన పైపు లైన్లు, ట్యాంక్‌లు ధ్వంసం అయ్యాయి.పేకాట రాయుళ్లు, మందు బాబులకు ఇవి అడ్డాగా మారాయి.

ఇండ్లు రావట్లేదని లబ్దిదారుల ఆవేదన

804 మంది లబ్దిదారులు గత పది నెలలుగా ఇండ్లకేటాయింపు కోసం ఎదురు చూస్తున్నారు. ప్రతి సారి సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ, కేటాయింపు జరగలేదని, ఇంకా పనులు పూర్తి కాలేదని అధికారుల నుంచి సమాధానం మాత్రమే వస్తోంది. లబ్దిదారులు తమ ఇళ్ల కోసం ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి తమ పరిస్థితిని వివరించారు. అయినా సరైన స్పందన రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను పట్టించుకునేలా ప్రభుత్వం, సంబంధిత అధికారుల చర్యలు తీసుకుని ఇళ్ల కేటాయింపుని త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

ఆత్మహత్య చేసుకుంటాం...రామిని పావని,23 వ వార్డు,కూలి పని



పది నెలలు గడుస్తున్నా అధికారులు నేటికి మాకు అలాట్మెంట్లు చేయడం లేదు.తన కుటుంబం కూలి పని చేసుకుంటున్నాం. ప్రస్తుతం అద్దె ఇంట్లో ఉంటువున్నాం.అద్దె చెల్లించ లేక ఇబ్బందులు పడుతున్నాం.తన గోడు అర్థం చేసుకుని అధికారులు తక్షణమే డబల్ బెడ్ రూమ్ కేటాయించాలని విజ్ఞప్తి. అధికారుల తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా ఈ సమస్య త్వరగా పరిష్కారమవుతుందని లేకపోతే ఆత్మహత్యలకు వెనుకాడ బోమని ఆమె హెచ్చరించారు.

పది నెలలు గా ఇబ్బందులు......షేక్ హసీనా,21 వ వార్డు,కూరగాయల మార్కెట్ లో కూలి



గత పది నెలలుగా ఇళ్ల కేటాయింపులో ఆలస్యం కావడానికి వివిధ కారణాలను అధికారులు చెబుతున్నారు.ఇళ్ల కేటాయింపు కోసం వెయిట్ చేస్తున్నాం. మార్కెట్‌లో కూలి చేస్తేనే కుటుంబం గడుస్తుంది.స్వంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నాం. న్యాయంగా డ్రా ద్వారా తనకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చింది. కానీ ప్రస్తుత అధికారులు గత పది నెలలుగా ఇల్లు కేటాయించ కుండా ఇబ్బందులు పెడుతున్నారు. ప్రభుత్వంపై నమ్మకం ఉందని త్వరలోనే ఇల్లు లభిస్తుందనే భావిస్తున్నాను.

ఉండ్రుగొండను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి

- కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్

నవతెలంగాణ-చివ్వెంల



ఎత్తైన కొండలు... చుట్టూ ప్రాకారాలు... పురాతన ప్రాంతంగా గుర్తింపు పొందిన ఉండ్రుగొండ గిరిదుర్గం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఉండ్రుగొండలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని సందర్శించారు. దేవస్థాన కమిటీ కలెక్టర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇతర ఆలయాలు, కోనేరులు, కట్టడాలు, చారిత్రక ప్రాకారాలను కలెక్టర్ పరిశీలించారు. లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని పురాతన కాలం నుండి విష్ణుకుండునీలు, చోళులు, ఇక్ష్వాకులు, కాకతీయులు, రెడ్డి రాజులు, శ్రీకృష్ణదేవరాయలు బహుమనీ సుల్తానుల కాలంలో ఇక్కడ ప్రధాన నగరాలు పట్టణాలు వెల్లివిరిసిన ఆనవాళ్లు ఉన్నట్లు తెలుస్తుందని నిర్వాహకులు కలెక్టర్‌కు తెలిపారు. ఏక చక్ర కోట చుట్టూ ఎనిమిది గుట్టలు వాటిని కలుపుతూ ఎత్తైన ప్రాకారాలు భారీ నిర్మాణాలు 16 కిలోమీటర్ల మేర మట్టి గోడలు 20 అడుగుల ఎత్తు రెండు అడుగుల వెడల్పుతో నిర్మాణాలు జరగగా రాజులు సామంతులు పరిపాలన నాయకులు నివసించే చోటు దుర్భేద్యమైన ప్రాకారాలు రాళ్లతో నిర్మించారని వివరించారు. ఇక్కడి పాలకులు 8 గుట్టల పైన 13 దేవాలయాలు,18 కాలభైరవ విగ్రహాలు ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించినట్లు ఆనవాళ్లు ఉన్నాయన్నారు. ఉండ్రుగొండ గిరిదుర్గం దురాజ్పల్లి, ఉండ్రుగొండ, ధర్మాపురం, ఇమాంపేట, మహమ్మదాపురం గ్రామాలను కలుపుతూ సుమారు1500 ఎకరాలలో గుట్టలు కొత్తదనాన్ని పరుచుకొని ఆహ్లాదకరంగా కనిపిస్తాయని చెప్పారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందాల్సి ఉన్నప్పటికీ జాతీయ రహదారి నుంచి లోపలికి ఉండడం రవాణా సౌకర్యం లేకపోవడం, ఇక్కడి ప్రాంత విశిష్టతను పెద్దగా ప్రచారంలో లేకపోవడంతో అంత ప్రాచుర్యంలోకి రాలేదని కలెక్టర్ కు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, డిఎఫ్ఓ సతీష్ కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి రమేష్ కుమార్, తహసీల్దార్ కృష్ణయ్య, ప్రముఖ వైద్యులు ఆదూర్తి రామయ్య, కార్యదర్శి మహేశ్వరం రవిచంద్ర, ఆలయ కమిటీ సభ్యులు చకిలం కృష్ణ కుమార్, కృష్ణ మోహన్, శ్రీరాములు, మురళి కృష్ణ, ప్రముఖులు జుట్టుకొండ సత్యనారాయణ, నాగవల్లి బ్రహ్మయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

రైతు భరోసా, రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, రైతు భరోసా, రైతు రుణమాఫీని అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని కుప్పిరెడ్డిగూడెం గ్రామ శాఖ మహాసభకు బోళ్ల నాగేంద్ర రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా నేటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మంది కుటుంబాలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదన్నారు. శ్రీలంకలో ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించి నా కమ్యూనిస్టు పార్టీని అధికారంలోకి ప్రజలు తీసుకొచ్చారన్నారు. అనంతరం శాఖ కార్యదర్శిగా మూడోసారి చిట్లంకి యాదగిరిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో త్రీటౌన్ కార్యదర్శి మేకనబోయిన శేఖర్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, నాయకులు మందడి రాంరెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి ,పందిరి పద్మ, బి ప్రమీల, నాగయ్య, రాజు, శోభన్ బాబు, రాజబాబు ,జాన్ రెడ్డి, గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

డి మార్ట్‌లో ఆకస్మికంగా తనిఖీలు

- కల్తీగా అనుమానించి సుమారు 20 కేజీల టీ పౌడర్ సీజ్

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలో జోనల్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి,జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఆర్ కిరణ్ కుమార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. బుధవారం స్థానిక డి మార్ట్‌లో పలు వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు అనుమానిత ఆహార పదార్థాల శాంపిల్స్‌లను సేకరించామని ప్రయోగశాలకు పంపిస్తామని ఆమె తెలిపారు. లూజ్‌గా అమ్ముతున్న టీ పౌడర్‌లో కల్తీ ఉన్నట్లు అనుమానించి శాంపిల్స్ తీసుకొని ల్యాబ్ కు పంపిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రయోగశాల నివేదికల ఆధారంగా వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార పదార్థాలలో రంగులు హానికరమైన కెమికల్స్‌ని ఉపయోగించరాదని యాజమాన్యంను హెచ్చరించారు. నాణ్యతలేని,శుభ్రత పాటించని పలు దుకాణాల వారికి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్ట ప్రకారం షెడ్యూల్ 4 కింద చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫస్సై ప్రకారం పలు నోటీసులు జారీ చేసారు. తర్వాత కల్తీగా అనుమానించి సుమారు 20 కేజీల టీ పౌడర్ ని సీజ్ చేశారు.

తిరుమలగిరిలో బస్ డిపో సాధించడమే లక్ష్యం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలో బస్ డిపో సాధించేవరకు పోరాటం ఆగదని, బస్ డిపో సాధించడమే లక్ష్యం అని బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య అన్నారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలో బస్సు డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేయాలని రెండు గంటలపాటు 200 మందితో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య మాట్లాడుతూ తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేసినట్లయితే తుంగతుర్తి ప్రాంతమంతా అభివృద్ధి అవుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ లింగయ్య, ఎస్కే పాషా, సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు సుమన్, నల్గొండ జిల్లా నాయకులు కందుకూరు సోమయ్య, సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి ప్రవీణ్, పోరెళ్ల లక్ష్మయ్య, చిలకల రమేష్, లింగయ్య, మాజీ సర్పంచి హరిచంద్ర నాయక్, మాజీ సర్పంచి కందుకూరి సోమయ్య, మున్సిపల్ కౌన్సిలర్ భత్తుల శ్రీధర్, మాజీ సర్పంచి యాకూబ్ నాయక్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు తన్నీరు ప్రభు, మేడబోయిన యాదగిరి, కడారి లింగయ్య, నలుగురి రమేష్, ఇసరపు యాదగిరి, దుస్స రామ్మూర్తి, గంటా సందీపు తదితరులు పాల్గొన్నారు.

జమిలీ ఎన్నికలతో దేశాన్ని నియంతల పాలనలోకి తెచ్చేందుకు బీజేపీ కుట్ర

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



దేశంలో ఒకే మతం, ఒకే భాషా, ఒక పన్ను లాగానే ఒకే పార్టీ ఉండేలా జమిలీ ఎన్నికలను తెచ్చేందుకు మోది ప్రభుత్వం కుట్ర చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని లింగాల గ్రామంలో బుధవారం నిర్వహించిన ఆ గ్రామ మహాసభ షేక్ ఉస్మాన్ అలీఖాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ దేశానికి కావాల్సింది జమిలీ ఎన్నికలు కావని, కూడు, గూడు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, దేశ సమైక్యత, మత సామరస్యం ప్రజలు కోరుతున్నామన్నారు. శ్రీలంకలో ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించినా కమ్యూనిస్టు పార్టీని అధికారంలోకి ప్రజలు తీసు కొచ్చారన్నారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శిగా రెండవసారి రణపంగ బుచ్చిరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, గ్రామ కమిటీ సభ్యులు బట్టిపల్లి ముత్తయ్య, లోడంగి మధు, రణపంగ అనిల్, ఎడవెల్లి సైదులు, నగేష్, నరసయ్య, నాగయ్య, సైదులు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేలివ్వాలి

నవతెలంగాణ-చిలుకూరు



ఇటీవల పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని మాధవగూడెం గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో శాఖ మహాసభను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరారు. నిరంతరం రైతుల పక్షాన సమరశీల పోరాటాలు చేయటానికి సిద్ధంగా ఉందన్నారు. అనంతరం మాధవగూడెం గ్రామ శాఖ కార్యదర్శిగా గద్దపాటి కిరణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జె.నర్సింహారావు, మండలకార్యదర్శి నాగటి రాములు,మాదాసు కోటయ్య, కోటేశ్వర్‌రావు, అంజయ్య, రామారావు, సూరి, నాగమణి, అయిదమ్మ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల స్థానంలో వారసుల డ్యూటీ...?

- చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-కోదాడరూరల్



అన్ని రెవెన్యూ కార్యాలయాలు ఒక ఎత్తు అయితే అనంతగిరి మండల తహసీల్దార్ కార్యాలయం మరో ఎత్తు. ఇక్కడ ప్రభుత్వం ద్వారా నియమించబడిన వ్యక్తులు డ్యూటీలు చేయరు... వారి స్థానంలో కొడుకులు కూతుర్లు డ్యూటీలు చేస్తారు. మా నాన్నే కదా లేక మా అమ్మే కదా మేం చేస్తే తప్పేముందిలే అనే రీతిలో ఉంటుంది ఈ కార్యాలయం... రెవిన్యూ కార్యాలయం అంటే మండలానికి తలమానికం, కోట్ల రూపాయల విలువ గల భూములు, విద్యార్థుల భవిష్యత్తు, మండలంలోని ప్రతి పౌరుడు జవాబుదారీతనంగా రెవెన్యూ కార్యాలయాలు ఉంటాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ కార్యాలయం పై ప్రత్యేక దృష్టి పెడుతుంది. ఇక్కడి సమాచారం మిస్ యూస్ కాకుండా పటిష్టమైన భద్రతతో పరిపాలన సాగేలా ఏర్పాట్లు చేసింది. కానీ అనంతగిరి మండల రెవెన్యూ కార్యాలయంలో మాత్రం ఉద్యోగం వచ్చింది తల్లి వారి స్థానంలో వారి కొడుకులు కూతుళ్ల జాబులు నిర్వహిస్తున్నారు. ప్రయివేట్ వ్యక్తుల చేతిలో ముఖ్యమైన ఫైలు ఉంటున్నా అధికారులు మాత్రం వారికి మద్దతుగా వారితో పనులు చేయించుకుంటున్నారు. కొన్నేండ్లుగా ఈతతంగం నడుస్తున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఉన్న అధికారులు అలాగే కొనసాగించారు.. నేను కూడా అలాగే కొనసాగిస్తున్నామంటూ అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉంది.చూడాలి మరి ఇప్పటికైనా చర్యలు తీసుకుని ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేసే విధంగా ఆదేశాలు ఇస్తారో..లేక షరామామూలుగా వదిలేస్తారో చూడాలి.

స్మరణమే తప్ప మరణం లేని గాయకుడు బాలు

నవతెలంగాణ-సూర్యాపేట



స్మరణమే తప్ప మరణం లేని గాయకుడు పద్మశ్రీ పండి తారాద్యుల బాల సుబ్రమణ్యం అని సుధాకర్ పీవిసి అధినేత మీలా మ హదేవ్, మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్ది రెడ్డి గణేష్ అన్నారు. బాల సుబ్రమణ్యం 4 వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక సుధా బ్యాంక్ లో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో వారు మా ట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు నేడు ఆయన వర్ధంతి జరు పుకుంటున్నారని తెలిపారు. 19 భాషల్లో 50 వేల పాటలు పాడి 3 తరాలకు ఆయన తన గాత్రాన్ని అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంకు డైరెక్టర్లు కక్కిరేనీ చంద్రశేఖర్, బోనగిరి భాస్కర్, పొనుగోటి నిర్మల, ఇరిగి కోటేశ్వరి, గెల్లి అంజన్ ప్రసాద్, గుండా రమేష్, మహంకాళీ సోమ య్య, కర్నాటి కృష్ణ, చారి పాల్గొన్నారు.

'విద్యార్థులు క్రీడల్లో రాణించాలి'

నవతెలంగాణ-మునగాల

విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని జగన్నాథపురం యూపీఎస్ ఉపాధ్యాయులు వక్కంతుల భరత్‌బాబు అన్నారు.బుధవారం చింతలపాలెం మండలం దొండపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కబడ్డీ క్రీడాదుస్తులను బహూకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల మరింత ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.అప్పుడే విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సత్తిరెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన్ను అభినందించారు.

సంక్షిప్తవార్తలు

చిలుకూరు: అంగనవాడీ కేంద్రాలలో పోషణ అభియాన్ సంబురాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ సంబురాలను ఆమె ప్రారంభించారు.అనంతరం అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీల సూపర్వైజర్ సునీత, ప్రాజెక్టు పోషణ అభియాన్ కోఆర్డినేటర్ యానాల రాజేష్,చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రియాంక, హెల్త్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఏఎన్ఎంలు కిరణ్‌కుమారి,భూలక్ష్మి ,అంగన్వాడీ టీచర్లు,ఆశాలు పాల్గొన్నారు.

పాలకవీడు: మండలంలోని ప్రధానోపాధ్యాయులు అందరికీ ప్రశస్తపై బుధవారం నోడల్ అధికారి ఇంజమూరి కాటయ్య అధ్యక్షతన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జాన్‌పహాడ్ జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ హెచ్ఎం కొండ లింగయ్య, జెడ్పీహెచ్ఎస్ బత్తుల పాలెం ప్రధానోపాధ్యాయులు మర్యాద సత్యనారాయణరెడ్డి, సీఆర్పీలు యూసుఫ్, మంగ్తానాయక్ పాల్గొన్నారు.

నాగారం: మండల పరిధిలోని పసునూరులో వున్నా తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పీజీటీ ఇంగ్లీషు బోధించుటకు డెమోకు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ సిచ్ చంద్రబాబు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ ప్రతులతో ఈ నెల 27 న పాఠశాలలో డెమోకు హాజరుకావాలని కోరారు.

చింతలపాలెం : బాలింతలు, గర్భిణులు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని హెల్త్ సూపర్వైజర్ రాజ్ కుమార్ అన్నారు. బుధవారం మండలపరిధిలోని గుడిమల్కాపురంలో ఐసిడిసి వారి స్పెషల్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సచిన్, ఎంఎల్ హెచ్ పి విజయ, సూపర్వైజర్లు సరిత, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : నాగారం మండలం నూతన ఎంఈఓగా వాసం ప్రభాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం మండల నోడల్ అధికారిగా, ఈటూరు జెడ్పీహెచ్ఎస్ లో గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా పూర్తి అదనపు బాధ్యతలతో మండల ఎంఈఓగా బాధ్యతలు చేపట్టారు.

మఠంపల్లి: ఉమ్మడి బిల్యానాయక్‌తండాకు చెందిన భిక్షానాయక్ మరణం కాంగ్రెస్‌కు తీరనిలోటని మండలపార్టీ అధ్యక్షులు భూక్యా మంజునాయక్ అన్నారు.బుధవారం ఆయన చిత్రపటానికి మంజునాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బానోతు రాజునాయక్, బానోతు రవినాయక్, బానోతు చిన్న నాయక్, డాక్టర్ వెంకటేశ్వర్లు, అడ్వకేట్ సురేష్, డాక్టర్ విజయబాబు, క్రాంతి కుమార్, రాంబాబు, వేణు, ధారావత్ నవీన్ నాయక్,వంటిపులి శ్రీను, భాస్కర్ నాయక్, వీటి నాయక్,రాముడునాయక్, తులశ్యా నాయక్,కుక్కల వెంకన్న, నాగేశ్వరావు నాయక్, వాచ్య తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : మండలంలోని ఎర్రగట్టు తండాలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ సైదా అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. నూతన గ్రామకార్యదర్శిగా టి స్వామిని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పార్టీ మండల కార్యదర్శివట్టెపు సైదులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుండు సైదులు, టి.స్వామి, పార్టీ శాఖ సభ్యులు సైదా, శంకర్, సైదా, రఘునాథం, కోటేశ్వరరావు, బి.రవి, రమేష్, రఘురాం పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో స్వచ్ఛత హి సేవ

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాల ఆవరణంలోని పరిసరాలను పరిశుభ్రత చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నగేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అలవర్చుకోవాలన్నారు. మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ వాయువు జీవకోటి మునగడకు దోహదపడుతుందని,వర్షాలు విరివిగా రావడానికి కారణమవుతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

మున్సిపల్ కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల తెలిపారు.బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల కొరకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.కోదాడ మున్సిపాలిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మికులందరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ సందర్భంగా వైద్యులు కార్మికులందరికీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ రమాదేవి, వైద్యులు విజయ్ కుమార్, జోష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి మున్సిపల్, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముత్తయ్య మృతి బాధాకరం

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ముత్తయ్య మృతి బాధాకరమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు. మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ ఎస్సి సెల్ అధ్యకులు బచ్చలకూరి నరేష్ తండ్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బచ్చలకూరి ముత్తయ్య మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆయన మృతదేహానికి జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న గౌడ్ తో కలిసి సందర్శించి పూలమాలవేసి కాంగ్రెస్ జెండాను కప్పి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. సంతాపం తెలిపిన వారిలో దేవాలయ కమిటీ చైర్మెన్ నాతల వెంకటరెడ్డి, నాయకులు ఇటుకల శ్రీనివాసు, బొల్లికొండ వీరస్వామి, జన సమితి పార్టీ జిల్లా కార్యదర్శి బచ్చలకూరి గోపి, బచ్చలకూరి లింగయ్య, సుధీర్, శేఖర్, వెంకన్న, ఉన్నారు.

ఫ్లైఓవర్ నిర్మాణం ఆపివేయాలని వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఫ్లైఓవర్ వద్దు రోడ్డే ముద్దు అంటూ మున్సిపల్ పరిధిలోని అఖిలపక్షం నాయకులు బుధవారం ఆర్ అండ్ బి నేషనల్ అథారిటీ ఈ ఈ రాకేష్ మీనన్ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు కొమ్మినేని సతీష్ కుమార్, కందుకూరి ప్రవీణ్ కడెం లింగయ్య, గుండా భాస్కర్, కాలియా, అరిగే సాయిలు, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్,జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల సుధాకర్ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
గురువారం | సెప్టెంబర్ 26, 2024 | www.navatelangana.com

టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నూతనంగా ఎన్నికైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను బుధవారం చౌటుప్పల్ పట్టణానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి సైదులుగౌడ్, కొండూరు వెంకన్నగౌడ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖైతాపురం గ్రామ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు తగరం నాగరాజు, నాయకులు బత్తుల లింగస్వామిగౌడ్ పాల్గొన్నారు.



ఇన్‌చార్జి ఎంఈఓకు సన్మానం

నవతెలంగాణ-వలిగొండ

మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పనిచేస్తున్న సుంకోజు భాస్కర్ ఇన్‌చార్జి ఎంఈఓగా నియామకం కావడంతో ఆయన మిత్రులు ,శ్రేయోభిలాషులు బుధవారం శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బత్తిని సహదేవ్, కొండూరు భాస్కర్, కాసుల వెంకటేశం, మైసొల్ల యాదగిరి, మైసొల్ల మత్స్యగిరి, ఎల్ఐసి లక్ష్మయ్య, బొలుగుల నరసింహ, దుర్గ, ఉపాధ్యాయులు జిలాని, నాగేందర్, స్వామిరాజ్ పాల్గొన్నారు.



సంక్షిప్త వార్తలు

భువనగిరికలెక్టరేట్ :ఈనెల 27న ఉదయం 10:45 గంటలకు కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించనున్నట్టు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ హనుమంత్ కే.జెండగే బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ జయంతి కార్యక్రమానికి బీసీ కులసంఘం నాయకులు, ప్రజలు, అధికారులు హాజరుకావాలని కోరారు.

భువనగిరికలెక్టరేట్ : అక్టోబర్ ఒకటవ తేదీన 2024 న జిల్లాస్థాయిలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి నందు ప్రభుత్వం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ ఒకటో తేదీ వరకు వాంత్సవాలు నిర్వహించనున్నట్లు ఆ శాఖ అధికారి నిర్వహించనున్న బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ ఒకటవ తేదీన జిల్లాస్థాయి అంత ర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించనున్నట్లు, జిల్లాలోని అందరూ వయోవృద్ధులు,సీనియర్‌సిటిజన్స్ అసోసియేషన్స్ వారంతా జిల్లాస్థాయి ఉత్సవాలలో అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

భువనగిరి కలెక్టరేట్ :సెప్టెంబర్ 26న ఉదయం 10:45 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ హనుమంతు కే.జెండగే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జయంతి కార్యక్రమానికి బీజీ కుల సంఘం నాయకులు, ప్రజలు, అధికారులు హాజరుకావాలని కోరారు.

బొమ్మలరామారం:తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 129వ జయంతి కార్యక్రమాన్ని గురువారం మండలకేంద్రంలో బస్టాండ్ సమీపంలో నిర్వహిస్తున్నామని రజక సంఘం మండల అధ్యక్షులు జూపల్లి శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఊరూరా నిర్వహించాలని రజకసంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు.

బొమ్మలరామారం: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ప్రజలకు ప్రాథమిక వైద్యాధికారి హర్ష చుట్టుపక్కల పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వినయ్, వరుణ్, జిల్నిల్,హెల్త్ సూపర్వైజర్ జనార్దన్, సుమతి, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్,నూర్జహాన్, మండల సెక్రెటరీస్ పద్మజ, అమిత్, పవన్, వెన్నెల,పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బుధవారం సఫాయిమిత్ర సురక్ష శిబిరం నిర్వహించారు.జీపీ సఫాయి కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి, ఎంపీడీఓ, ఎంపీఓ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మోటకొండూర్:మండలకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో భారతీయ జనసంఘం సిద్ధాంతకర్త పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షులుతండకృష్ణగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, మండల ఉపాధ్యక్షులు మల్గ అశోక్, మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు, మండల యువమోర్చా అధ్యక్షులు భూమండ్ల సతీష్, మండల సోషల్‌మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, బూత్ అధ్యక్షులు మల్లం కృష్ణ, రేగుఉపేందర్, భూమండ్ల మురళి పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్:దండు మల్కాపురం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబదేవిలా కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిథిగా యాదాద్రిభువనగిరి కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు పబ్బురాజు గౌడ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దగౌడ్ ఓరుగంటి శ్రీనుగౌడ్, గౌడసంఘం అధ్యక్షులు మునుకుంట్ల సుధాకర్‌గౌడ్ ,కంఠమహేశ్వరస్వామి గుడి అధ్యక్షులు కలగోని శ్రీధర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పొట్టపల్లి శివ శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షులు బుర్ర స్వామిగౌడ్, సందగళ్ల శేఖర్‌గౌడ్, కార్యదర్శులు మునుకుంట్ల రాజుగౌడ్ ,వల్లెకాడు దర్శన్‌గౌడ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి బుర్ర శివకుమార్‌గౌడ్, కలగోని అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

రాజపేట : 300 సంవత్సరాలకు పైగా చరిత్ర గల రాజపేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం (మఠం) గోడ కూలిపోయి పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడం బాధాకరమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.బుధవారం ఆలయాన్ని దర్శించుకుని పలువురు ప్రముఖులు ఆలయ పరిస్థితిని కూలిన గోడను పరిశీలించారు. ఆందోళన వ్యక్తం చేశారు. పూర్తి వివరాలను ఆలయ వంశవ పారంపర్య అర్చక స్వాములు మఠంల సత్యనారాయణ దాస్ మహంత్, మఠంల రామేశ్వర్ దాస్ మహంత్‌ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆలయ పునర్నిర్మాణము చేపట్టాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. వచ్చే నెల నాలుగో తేదీన ముహూర్తం చేయాలని భావించారు.

బొమ్మలరామారం: బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తరచూ సమస్యలు రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు.నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ అన్నారు. వెంటనే అధికారులు స్పందించి నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించాలని కోరుతున్నారు.

రామన్నపేట:మండలకేంద్రానికి చెందిన గాదే సమత తన ముగ్గురు కూతుళ్లకు గురుకులాలలో ప్రవేశం కల్పించి, విద్యను అందించాలని కోరుతూ బుధవారం కలెక్టర్ హనుమంత్ కె.జెండగేకు వినతిపత్రం అందజేశారు. ఉండడానికి ఇండ్లు కూడా లేదని, త్వరలో ప్రభుత్వం మంజూరు చేయబోయే ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని ప్రాధేయపడ్డారు.

ఆలేరుటౌన్: ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ సభ్యులు రేగళ్ల లింగయ్య కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు.ఆర్థికసాయంగా 50కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కొల్లూరు గ్రామఅధ్యక్షుడు జనగామ శ్రీపాల్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్‌యాదవ్, కొల్లూరు మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, గాజుల దశరథ, గణేష్ , లక్ష్మయ్య, యాదగిరి, భిక్షపతి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: గోషామహల్ ఏమ్మెల్యే రాజాసింగ్‌ను బుధవారం రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలిశారు . ప్రయివేట్ కార్యక్రమంలో భాగంగా యాదగిరిగుట్ట రావడంతో శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో సుల్తాన్ బజార్ మాజీ కార్పొరేటర్ రాంచేందర్ రాజు,చల్లూరు తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, కటుకం బాలరాజు పాల్గొన్నారు.

రాజపేట: రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన శివాలయం ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్ ఎన్నికయ్యారు.బుధవారం ఆలయ ఆవరణలో రామిండ్ల నరేందర్‌కు పలువురు అభినందనలు తెలుపుతూ పలువురు సత్కరించారు.

ఆలేరుటౌన్: ఆలేరు పురపాలక సంఘంలో ఏడవ వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి కాంగ్రెస్ నాయకులు సభ్యులు కాసుల భాస్కర్, విద్యుత్ మీటర్ ఏర్పాటుచేయడంతో పాటు,చిన్నారుల సౌకార్యర్థం ఫ్యాన్‌ను బహూకరించారు.

రాజపేట: రాజాపేట మండలం పాముకుంట గ్రామం మధిర కాషగూడెంలో ఇటీవల అనారోగ్యంతో షేక్ జానీబి మరణించగా బుధవారం కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు రంగ నరేష్ 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బత్తిని పాండు, ఎండి షరీఫ్, ఎండి షరీఫ్, రంగ పాండు, రంగ వీరస్వామి, కులిపాక వెంకట్ నర్సు, ఎండి అబ్దుల్ షేక్, చానా షేక్‌ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : 68 వ పాఠశాల క్రీడల్లో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్‌బాల అండర్ -17 బాల బాలికల జట్ల ఎంపికలు తేదీ 28 శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఆలేరు క్రీడా మైదానంలో ఎంపికలు నిర్వహించనున్నట్లు, యాదాద్రి భువనగిరి జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి బెజ్జం బాలకృష్ణ మండల కేంద్రంలో బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలో పాల్గొనే బాలబాలికలు అండర్ 17. 1-1-2008 తేదీ తర్వాత జన్మించిన ఉండాలని, బాల బాలికలు ఈ ఎంపిక పోటీలో పాల్గొనవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు క్రీడల కార్యనిర్వాహక కార్యదర్శి గడసంతల మధుసూదన్ 9000989671 ని సంప్రదించాలని కోరారు.

వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- అద్దెలు చెల్లించని దుకాణదారులకు నోటీసులివ్వండి
- మరికొంతమంది వైద్యులను నియమిస్తాం
- కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

నవతెలంగాణ-రామన్నపేట

సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్నందున వైద్యులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హనుమంత్ కె.జెండగే ఆదేశించారు. బుధవారం మండలకేంద్రంలోని ఏరియాస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణతో పాటు వార్డులను పరిశీలించి రోగులను చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వైద్యులు వైద్య సిబ్బందితో సమావేశమై అన్ని విషయాలను అడిగి తెలుసుకుని, ఆస్పత్రి పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా బ్లీచింగ్‌వేయాలన్నారు.వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశాలిచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రీజనల్ ఫీవర్ తీవ్రత ఎక్కువగా ఉంటుందని దీంతోపాటు బాడీపెయిన్స్ కూడా వస్తున్నాయని, వారం రోజులు వరుసగా జ్వరం ఉంటే వివిధ రకాల టెస్టులు చేయించుకోవాలనిసూచించారు. వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండి పర్యవేక్షణ చేస్తారని ఎవరు కూడా అధైర్య పడవద్దన్నారు. ప్రతి శుక్రవారం ఆశాలు ఇంటింటి సర్వే చేస్తారని పలు సూచనలు కూడా ఇస్తారన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ప్రస్తుతం ఏడుగురు వైద్యులు ఆస్పత్రిలో పనిచేస్తున్నారని, మరో ఇద్దరు వైద్యులను డిప్టేషన్ పై తీసుకొస్తామన్నారు. ఆస్పత్రి ఆవరణలో ఉన్న కాంప్లెక్స్ మడిగెల అద్దెలు చెల్లించని వారికి తక్షణమే నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఆస్పత్రిలో పారిశుధ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న సానిటేషన్ కాంట్రాక్టర్‌కు నోటీసులివ్వాలని ఆదేశించారు.ఆస్పత్రి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని స్థానిక ఎంపీడీవోలు భూక్యా యాకూబ్‌నాయక్‌కు సూచించారు.ఆయన వెంట డీసీహెచ్‌ఎస్ డాక్టర్ చిన్ననాయక్, సివిల్‌సర్జన్ డాక్టర్ ఈశ్వర్, డిప్యూటీ సివిల్ సర్జన్ నాగేశ్వరరావు, వైద్యులు వరుణ్‌రెడ్డి, మాధవాచారి, లింగాయాదవ్, ద్విజ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



జమిలీ ఎన్నికలు దేశానికే ప్రమాదం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

జమిలి ఎన్నికలు దేశానికి ప్రమాదమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు.బుధవారం పట్టణకేంద్రంలోని సింగన్నగూడెం శాఖ రెండో మహాసభ సీనియర్ నాయకుడు చింతల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం జమిలీ ఎన్నికలు పార్లమెంటులో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని విరమించుకోవాలని కోరారు.నిత్యావసరాల ధరలు పెంచి, ప్రభుత్వ సంస్థలన్నంటిని ప్రయివేటీకరం చేసి అంబానీ ఆదానికి కట్టబెడుతున్నారని విమర్శించారు.విషయాన్ని దేశ ప్రజలుగమనించి 300 సీట్లు ఉన్నా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో 240 సీట్లతో గెలిపించగా ఇతర పార్టీల మద్దతుతో ప్రభుత్వం ఏర్పడిందన్నారు.ఈ మహాసభలో రెండవసారి చింతల శివ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో బందెల ఎల్లయ్య, సభ్యులు ముగ్గు రాములు,బేర సంజీవ, గుజ్జుక రాజశేఖర్, పెద్దపోల నర్సింహ పాల్గొన్నారు.



పనిభారం తగ్గించాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

హాస్పిటల్ మొత్తం పారిశుధ్యం మెరుగు చేయడానికి కొంతమంది సిబ్బంది మాత్రమే ఉన్నామని, పని భారం ఎక్కువగా ఉందని, భారాన్ని తగ్గించాలని కోరుతూ స్థానిక ఏరియా ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్నశానిటరీ సిబ్బంది బుధవారం కలెక్టర్ హనుమంత్ కె.జెండగేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ ఆస్పత్రిలో మొత్తం శానిటరీ సిబ్బంది 21 మంది ఉండగా కేవలం ఏడుగురు మహిళలు, ముగ్గురు పురుషులు, మరో ముగ్గురు సెక్యూరిటీగా పనిచేస్తున్నారన్నారు.మిగతా వారిని ఆస్పత్రిలో వివిధ విభాగాలలో పని చేయించుకుంటున్నారని తెలిపారు.మిగతా విభాగాలలో పనిచేసే వారిని వెనక్కు రప్పించాలని, వీలు పడని పక్షంలో శానిటరీ సిబ్బందిని పెంచి తమకు పని భారాన్ని తగ్గించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో శానిటరీ సిబ్బంది బీంపాక ప్రశాంత్, రాధమ్మ ఎల్లమ్మ, యాదమ్మ, లక్ష్మీ, అండాలు, ఎల్లమ్మ, ఉపేందర్, శంకరయ్య తదితరులు ఉన్నారు.



ఆరు గ్యారంటీల అమలుకు ప్రజలు ఐక్యమత్యంతో పోరాడాలి

నవతెలంగాణ-మోత్కూర్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి,ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఈ ఆరు గ్యారెంటీలకు ప్రజలు ఐక్యమత్యంతో పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీ లో శాఖ మహాసభ కందుకూరి నరసింహ, అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాచకొండ రాములమ్మ, కూరపాటి రాములు,కూరెళ్ల నర్సింహ, మెతుకు అంజయ్య, ఎండి తహేర, కందుకూరు నర్సింహ, గుండు మచ్చగిరి, ఎస్ అలివేల శోభా, కళ్యాణి,తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో అవకతవకలపై విచారణ జరిపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-మోటకొండూర్

మోటకొండూరు తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న పలు అక్రమాలపై కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వ అధికారులను కోరారు.బుధవారం పట్టణకేంద్రంలోని పార్టీ ఆఫీసులో పార్టీ మండల కమిటీ సమావేశం కొమ్మగాని దశరథ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ మండల రెవెన్యూ కార్యాలయంలో వివిధ గ్రామాల ప్రజలకు రైతులకు సంబంధించిన భూములను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులతో మండలాధికారులు కుమ్మక్కై మండల రెవెన్యూ కార్యాలయంలో భూములను తారుమారు చేస్తున్నారని విమర్శించారు.ఇందుకు ఉదాహరణగా ఈ మధ్యకాలంలో సికిందర్‌నగర్ గ్రామంలో రెండు సంఘటనలు జరిగాయన్నారు. అందులో గ్రామ ప్రజలకు సంబంధించిన భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి గతంలో గ్రామస్తులకు ఇవ్వగా దానిని కొంతమంది నకిలీ వ్యక్తుల పేర రాజకీయ అండతో ఉన్న వ్యక్తుల ప్రమేయంతో. అదే విధంగా ఒక వ్యక్తికి సంబంధించిన పట్టాభూమి వేరే నకిలీ వ్యక్తుల పేరు పట్టా చేయించుకోవడంలో మండల అధికారుల పాత్ర ఇటీవల బయటపడిందన్నారు.ఈ విధంగా చాలా గ్రామాలలో అనేక భూములను అక్రమంగా వేరే వారికి పట్టాలు చేశారని విమర్శించారు.వీటిపై కలెక్టర్‌తో సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికీ గతంలో వీఆర్వోలుగా పనిచేసిన వ్యక్తులు రికార్డులను తమ ఆధీనంలో ఉంచుకొని వాటితో పాత డేట్ల తోటి ప్రొసీడింగ్స్ ఇవ్వడం పాసుబుక్కులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, మండలకార్యదర్శి బొలగాని జయరాములు మాట్లాడుతూ మండలకేంద్రంలో ప్రభుత్వ కార్యాలయలు కట్టడానికి స్థలం లేదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారని మండల కార్యాలయానికి కూతవేటు దూరంలో 46.47.48 సర్వే నెంబర్లలో 12 ఎకరాల ప్రభుత్వ భూమిని ఈ గ్రామానికి చెందిన కేశిరెడ్డి నరేందర్‌రెడ్డి తన కుటుంబ సభ్యుల పేర 50 ఎకరాల భూమిని లావణ్య పట్టా చేయడంజరిగిందన్నారు.దానిపై విచారణ జరిపి అట్టి పట్టాను రద్దుచేసి ప్రభుత్వ కార్యాలయం నిర్మించడానికి ఉపయోగించాలని డిమాండ్ చేశారు.



స్వచ్ఛతహీ సేవ వారోత్సవాలు

నవతెలంగాణ-బీబీనగర్

స్వచ్ఛత హి సేవ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలకేంద్రంలో పాటు చిన్న రావులపల్లి, వెంకిర్యాల, బట్టుగూడెం సబ్ సెంటర్లలో స్వచ్ఛతహీ సేవ వారోత్సవాల్లో భాగంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ వారోత్సవాల్లో డిప్యూటీ డీఎంహెచ్వో శిల్పిని, బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ మౌనికరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జాకీరుద్దీన్,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరికి సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణానికి చెందిన,ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరిని పదవీ ప్రమాణస్వీకారోత్సవం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని, ఆలేరు పట్టణంలో బుధవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎగ్గిడి శ్రీశైలం,పత్తి వెంకటేష్,ఎగ్గిడి శ్రీను,జుకంటి ఉప్పలయ్య,బందేలా విష్ణు,ఎగ్గిడి అబ్బులు,జల్లి పర్వతాలు, శ్రీను, వెంకటేష్, పరుశరాములు, వెంకటేష్, బీరుమల్లు, సతీష్, సంతోష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాల దారిని యథావిధిగా కొనసాగించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మున్సిపల్ పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాల దారిని యథావిధిగా కొనసాగించడంతో పాటు గేటు నిర్మాణాన్ని పునర్‌నిర్మాణం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాల దారి పాఠశాల ప్రారంభించినప్పటి నుండి ఉందని అలాంటి దారిని అక్రమంగా కబ్జా చేసి నిర్మాణం చేశారని అట్టి నిర్మాణాన్ని వెంటనే అధికారులు స్పందించి కూల్చివేయాలని బుధవారం.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ కేంద్రంలో విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లిలో ప్రభుత్వ పాఠశాలనిర్మించినప్పటి నుండి దారి ఉందని, అక్కడ గేటు కూడా ఉందన్నారు.స్కూల్ పక్కన ఉన్న వారు గేట్‌ను అక్రమంగా కబ్జా చేయడంతో పాటు గేట్‌ను తొలగించి గోడ నిర్మాణం చేపట్టారన్నారు.తమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటంతో అధికారులు స్పందించి విచారణ జరిపి గోడ నిర్మాణ పనులను నిలిపివేశారని తెలిపారు.మళ్ళీ పాఠశాలకు సెలవులు రావడంతో గోడ నిర్మాణం తిరిగి చేపట్టారన్నారు.ఈవిషయమై గతంలో విద్యాశాఖాధికారులకు, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.దీంతో నిర్మాణాన్ని తాత్కాలికంగా నిలిపివేసి మళ్లీ పాఠశాలకు సెలవులు రావడంతో మళ్లీ నిర్మాణాన్ని చేపట్టారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు కోమటి రామచంద్రారెడ్డి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు గంగాదేవి సాయినాథ్,సిద్ధగోని పరమేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు వికాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్‌కేంద్రం మెయిన్ రోడ్డులోని మల్లికార్జున హైస్కూల్ విద్యార్థులకు బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మున్సిపాలిటీ వారు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. విజేతలకు మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం బహుమతులు అందజేశారు. సందర్భంగా మున్సిపల్ అధికారి రేణుకుమార్, వార్డు ఆఫీసర్ ధనమ్మ, బిల్ కలెక్టర్ మల్లికార్జున స్వచ్ఛత హీ సేవ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సందగల్ల విజయసతీశ్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఎంఈఓగా గోలి శ్రీనివాస్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండల విద్యాధికారిగా సర్వేల్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గోలి శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇన్చార్జి ఎంఈఓగా నాగవర్ధన్‌రెడ్డి స్థానంలో గోలి శ్రీనివాస్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం రమాదేవి,ఉదయ,ఉషా,హనుమంత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొని శాలువాతో ఎంఈఓను సత్కరించారు.



రైతుల కలలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలం గంధమల్లచెరువులో మత్తడి దూకుతుండడంతో బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లన్నసాగర్ నుండి గంధమల్లకు నీటిని విడుదల చేయాలని ఆలేరు మార్కెట్ కమిటీ సమావేశంలో మంత్రులు కోరగా పది గంటలల్లో నీటిని విడుదల చేశారని, రైతులు కలలో నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.గంధమల్ల చెరువు నీండి మత్తడి పోస్తూ కింద ఉన్న పలు గ్రామాల చెరువులు, కాలువలు, నిండు తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్‌రెడ్డి ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డిలకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మెన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి,తహసీల్దార్ దేశ్యానాయక్, ఇరిగేషన్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



మర్యాదపూర్వకంగా పద్మను కలిసిన పోచంపల్లి పద్మశాలీలు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



ఆర్డీడిగా నియమితులై పద్మ యాదాద్రి జిల్లాకు వచ్చిన సందర్భంగా బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో చింతకింది రమేష్‌తో పాటు కర్నాటి పురుషోత్తం ఆటిపాముల నాగేష్, మంగళపల్లి శ్రీహరి, బింగిభాస్కర్, కస్తూరి భిక్షపతి, రాపోలు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

యువత మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని జిల్లా ప్రోగ్రామ్ వైద్యాధికారి డాక్టర్ సుమన్‌కల్యాణ్ అన్నారు. బుధవారం మండలంలోని సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంపీ ఈటలను కలిసిన గుంటి మధుసూదన్‌రెడ్డి బృందం

నవతెలంగాణ-రాజపేట

సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకులు బుధవారం హైదరాబాద్ మల్కాజ్‌గిరిలో ఎంపీ ఈటల రాజేందర్‌ను బుధవారం కలిసి తమ సమస్యలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మాయమాటలు చెప్పి, కల్లబొళ్ళు కబుర్లు చెబుతూ అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని మరిచిందని బీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ రచ్చ రామనర్సయ్య ఆరోపించారు. మండలకేంద్రంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ నేతృత్వంలో ప్రజాభివృద్ధి మూలన పడిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఢిల్లీ, హైదరాబాదు తిరుగుతూ ప్రజాధనం వృధా చేస్తున్నారన్నారు.హైడ్రా పేరుతో పేద ప్రజలను నట్టేటా ముంచుతున్నాడని ఆరోపించారు. గ్రామీణ స్థాయిలో ప్రజలలో ప్రభుత్వంపై పూర్తిగా వ్యతిరేకత ఏర్పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మొరిగాడిఅశోక్, ఎండి మదర్, కంఠి మహేందర్, కంఠి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



పొట్టిమర్రి వద్ద గంగకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూజలు



నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం పొట్టిమర్రి, కాల్వపల్లి, చల్లూరు గ్రామాల వద్ద గంధమల్ల ప్రాజెక్టు నుండి సాగునీరు కొరకు వదిలిన నీళ్లను బుధవారం ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పరిశీలించారు.పూజలు నిర్వహించారు.ఆయనకు మండల ప్రజలు, రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పడంతో పాటు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ చైర్మెన్ చైతన్య మహేందర్‌రెడ్డి, మదర్‌డెయిరీ చైర్మెన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ దామోదర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, రాయపేట మండల యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్, కళ్లెం పాండుగౌడ్, బల్ల యాదేశ్, పాముకుంట కాంగ్రెస్ నాయకులు రంగ నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

గురువారం | సెప్టెంబర్ 26, 2024 | www.navatelangana.com

పీఏపల్లి, గుడిపల్లి మండలాల విద్యాధికారులుగా వెంకటయ్య, శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

పీఏపల్లి, గుడిపల్లి మండలాల విద్యాధికారులుగా బుధవారం ఎ.వెంకటయ్య, ఎస్. శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు నిత్యం అందుబాటులో ఉంటామని, .పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. వారిని పీఆర్‌టీయూ (టీఎస్) మండల అధ్యక్షుడు కేతావత్ మున్నా నాయక్, టీఎస్ యుటీఎఫ్ మండల అధ్యక్షులు పి.జీవన్, చాట్ల వెంకటయ్య సన్మానించారు.కార్యక్రమంలో సంఘాల జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు ఇవ్వరా!

- పదవీకాలం ముగిసి 8 నెలలు అవుతున్న అందని డబ్బులు
- ఆందోళనలతో అలసిపోతున్న తాజా మాజీ సర్పంచులు



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ప్రభుత్వాలు మారాయి..ప్రణాళికలు మారాయి కానీ సర్పంచులకు రావాల్సిన బిల్లులు మాత్రం ఇవ్వడం లేదనే విమర్శలు గ్రామాల్లో జోరందుకుంటున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిన వారు అధికారంలోకి వచ్చాక మాట్లాడడం లేదంటున్నారు.సమాజాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని చెప్పే పాలకులు ఎస్డీఎఫ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్,14,15 వ ఆర్థిక నిధుల వంటి విడుదల చేయలేదు. కేటాయించిన కొద్దిపాటి అరకుర నిధులు గ్రామ పంచాయతీల నిర్వహణకు సరిపోలేదనే ఆవేదనలు వినిపిస్తున్నాయి.వైకుంఠదామం,పల్లె ప్రకృతివనాలు,రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, సీసీరోడ్లు, అంతర్గత మురుగుకాల్వల నిర్మాణాలు, వీధిలైట్ల నిర్వహణ, పారిశుధ్య పథకం, గ్రామపంచాయతీ నూతన భవనాల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులకు గత ప్రభుత్వం నిధులు ఇవ్వకున్నా పేరు కోసం ప్రయివేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు మాత్రం రావడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలకు సుమారుగా రూ.1300 కోట్లు చెల్లించాల్సి ఉంది.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో1740 గ్రామ పంచాయతీలు ఉండగా రూ.150 కోట్లు పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంది.నల్లగొండలో 844,సూర్యాపేటలో 475,యాదాద్రిభువనగిరిలో 421గ్రామపంచాయతీలు ఉన్నాయి. నారాయణపురం మండలంలో 31 గ్రామపంచాయతీలకు సుమారుగా రూ.2కోట్లు పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉంది.చేపట్టిన అభివృద్ధిపనులకు ప్రభుత్వం నుచి రావాల్సిన పెండింగ్‌బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలైన సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు లేకపోలేదు.కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన కొద్దిపాటి నిధులు గ్రామపంచాయతీ ఖాతాల్లో జమ అయినప్పటికీ డ్రా చేయకుండా ఏడాదిన్నర కాలంగా అకౌంట్‌లో ఫ్రీజింగ్‌లో పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. గ్రామాభివృద్ధి పనుల కోసం తెచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని సర్పంచులు ఆవేదన చెందుతున్నారు. 15వ ఆర్థికనిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.600 కోట్లు వచ్చినప్పటికీ గ్రామపంచాయతీ ఖాతాల్లో జమ చేయకుండా ఇతర అవసరాల కోసం వాడుకున్నట్లు ఆరోపిస్తున్నారు.2024 ఫిబ్రవరి ఒకటితో సర్పంచుల పదవీకాలం ముగిసింది.తమకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు ఇచ్చేంతవరకు తమను పదవుల నుంచి తొలగించొద్దని మాజీ సర్పంచులు వేడుకున్న ప్రభుత్వం పట్టించుకోలేదు.గ్రామపంచాయతీల పాలనను అధికారులకు అప్పజెప్పిన ప్రభుత్వం తమకు ఇవ్వాల్సిన బిల్లుల సంగతి ఎందుకు తేల్చడం లేదని ప్రశ్నిస్తున్నారు.తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఇచ్చేంతవరకు తిరిగి ఎన్నికలు జరుప వద్దంటూ తాజా మాజీ సర్పంచులు పట్టుబడుతున్నారు.టీపీసీసీ అధ్యక్షునిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సర్పంచులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని చెప్పిన విషయం విధితమే.8నెలలు గడుస్తున్నా తమకు రావాల్సిన పెండింగ్ బిల్లుల గురించి మాట్లాడడం లేదని మాజీ సర్పంచులు విమర్శిస్తున్నారు. తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఇప్పించాలని కోరుతూ ఎంపీడీవో,డీపీఓ, కలెక్టర్లకు పలుమార్లు మొర పెట్టుకున్న ఫలితం లేదంటూ ఆవేదన చెందుతున్నారు. తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఇప్పించాలని ఆరు నెలల కిందటే హైదరాబాదులోని అమరవీరుల స్థూపం వద్ద తాజా మాజీ సర్పంచ్ లు ఆందోళన చేపట్టారు.అసెంబ్లీని సైతం ముట్టడించారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రెండుసార్లు వినతి పత్రాలు అందజేసి వేడుకున్న ఫలితం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న సీతక్కకు ఇప్పటికే ఐదుసార్లు రాతపూర్వకంగా విన్నవించారట. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో పటు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని వేడుకున్నారు. ఫలించకపోవడంతో గవర్నర్ విష్ణుదేవ్ వర్మ ,బిజెపి ఫ్లోర్ లీడర్ నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,సీపీఐ, సీపీఐ(ఎం) నాయకులను వేడుకున్నారు.సెప్టెంబర్ 13న గ్రామీణ అభివద్ధి కమిషనరేట్ కార్యాలయం ఎదుట సర్పంచుల సంఘం రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా సైతం నిర్వహించారు.

స్పష్టమైన హామీ ఇవ్వాలి

సురివి యాదయ్యగౌడ్-సర్పంచుల సంఘం రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు



తాజా మాజీ సర్పంచులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులపై స్పష్టమైన హామీ ఇవ్వాలి.బిల్లులు చెల్లించిన తర్వాతే గ్రామపంచాయతీలకు తిరిగి ఎన్నికల జరపాలి.ట్రెజరీల్లో గ్రామపంచాయతీ అకౌంట్ ఫ్రీజింగ్ ఎత్తివేసి పెండింగ్ చెక్కులను క్లియర్ చేయాలి.పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు తమ ఆందోళన కొన సాగిస్తాం. పెండింగ్ బిల్లులు చెల్లించాలని వేడుకుంటున్నాం.ప్రభుత్వానికి చలనం లేదు.స్పందించి ప్రకటన చేయాలి.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

రాంపపాక నాగయ్య-రాగిబావి సర్పంచ్, రాష్ట్ర జేఏసీ సహాయ కార్యదర్శి



ప్రభుత్వం నిధులు ఇవ్వకున్నా పేరు కోసం అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేసిన రూ.6లక్షలు అప్పు చేసిన వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం అర్థం చేసుకుని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి.రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక ప్రయత్నాలు చేస్తున్నాం.అయినా ప్రభుత్వాలు స్పందించడం లేదు. ప్రభుత్వం స్పందించాలి.నిధులు విడుదల చేయాలి.

ప్రజా సమస్యలపై పనిచేసి పదవులకు వన్నె తేవాలి

- కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు

నవతెలంగాణ-మోటకొండూర్

ప్రజాసమస్యలపై పనిచేసి పదవులకు వన్నె తేవాలని కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు అన్నారు.ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులైన పచ్చిమట్ల మదార్‌గౌడ్‌కు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్‌గా, తండ పాండురంగంగౌడ్, సిల్వర్ బాలరాజుగౌడ్, ఇల్లందుల మల్లేశంగౌడ్‌లు నూతన పాలకవర్గంలో డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.దీంతో బుధవారం మండలకేంద్రంలోని మహాలక్ష్మీ ఫంక్షన్‌హాలులో కల్లుగీత కార్మిక సంఘం మోటకొండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు.ఆ సంఘం మండల అధ్యక్షులు బొడిగె భిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణగౌడ్, యాదగిరిగుట్ట మండలఅధ్యక్షులు కోల వెంకటేష్‌గౌడ్, జిల్లా నాయకులు కొమ్మగాని దశరథగౌడ్, మండల నాయకులు గాజుల బాలరాజు,కళ్లెం యాదగిరి, గాదగాని వెంకటేష్, పచ్చిమట్ల రమేష్, గుండ్లపల్లి శ్రీశైలం, కల్లూరి సత్యనారాయణ, అయిలి సత్యనారాయణ, బబ్బూరి సత్యనారాయణ, లోడే ఉప్పలయ్య, వంగాలస్వామి, దూడల కొమరయ్య, తండ రాములు, బొలగానిరాములు, బీస నరహరి, ఈ పాండరి, కళ్లెం ఐలయ్య, కళ్లెం వెంకటేష్, పచ్చిమట్ల అమరేందర్, పచ్చిమట్లబాబు, పోతాగాని సత్యనారాయణ, మల్లం కృష్ణ, ఆలేటి నర్సింహులు, ఈరగాని శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ -నూతనకల్



నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తోట్ల మల్సూరు స్మారక భవనంలో మద్దెల రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించిన స్థానిక ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న అ ప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకించాలన్నారు. జమిలీ ఎన్నికలు నియంతృత్వపోకడకు దారి తీస్తాయన్నారు. అనంతరం నూతన గ్రామ శాఖ కార్యదర్శిగా పొన్నం అబ్బయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ,సభ్యులు బయ్య పూలమ్మ ఉప్పలయ్య ప్రభాకర్ మహేషు పాల్గొన్నారు.

డీజీపీల నుండి ప్రశంసాపత్రాన్ని అందుకున్న సీఐ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మధకుమార్ డీజీపీ జితేందర్, లా అండ్ఆర్డర్ డీజీపీ మహేష్ భగవత్ నుండి బుధవారం ప్రశంసాపత్రం అందుకున్నారు .ఉప్పల్ మహిళా పోలీస్‌స్టేషన్‌లో పౌరులకు మంచి సేవలందించినందుకుగాను ప్రశంసా పత్రం అందజేశారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మధకుమార్ మాట్లాడుతూ డీజీపీ జితేందర్,లా అండ్ ఆర్డర్ డిజిపి మహేష్ భగవత్ రాచకొండ పోలీస్ కమిషనరేట్ సుధీర్‌బాబులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

'ప్రెస్ క్లబ్ సభ్యత్వాలకు ఉత్సాహం కనబర్చుతున్న జర్నలిస్టులు'

నవతెలంగాణ - క్లాక్‌టవర్



నల్గొండ పట్టణ కేంద్రంలోని సంజయ్ గాంధీ నగర్ లోనినల్లగొండ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వాలకు జిల్లా కేంద్రం లో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులతో పాటు చిన్న పత్రికల ఎడిటర్లు పెద్ద ఎత్తున ఉత్సాహం కనబరుస్తున్నారని నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్ అన్నారు. సభ్యత్వాల సేకరణ మూడవ రోజు బుధవారం సీనియర్ జర్నలిస్టులు, చిన్న పత్రికల ఎడిటర్లు సభ్యత్వాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు జర్నలిస్టులకు సభ్యత్వాలను అందజేసి మాట్లాడారు. చిన్న పత్రిక ఎడిటర్లు 30 మంది ప్రెస్ క్లబ్ సభ్యత్వం తీసుకోవడం శుభపరిణామమన్నారు. నేటికీ 130 మంది వరకు సభ్యత్వం తీసుకున్నారన్నాంని తెలిపారు. చిన్న పత్రిక ఎడిటర్ల గౌరవానికి ఎక్కడ భంగం కలగకుండా నడుచుకుంటామని ,అదే స్థాయిలో ప్రెస్ క్లబ్ యూనియన్‌కు కూడా సంపూర్ణమైన మద్దతు భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో కొనసాగించాలని కోరారు. చిన్న పత్రికల సభ్యత్వం తీసుకున్న వారిలో ఎన్నమల్ల రమేష్ బాబు, మక్సూద్, భూపతి రాజు, షరీఫ్ బాబు, నారాయణ, టి. శ్రీనివాస్, ఆసిఫ్ అలీ, మోయిజ్, కారింగుల యాదగిరి, శ్రీనివాస్, వీరెల్లి సతీష్ తో పాటు పలువురు జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారిగా లావూరి వెంకన్న

నవతెలంగాణ - నిడమానూరు

మండల నూతన విద్యాధికారిగా లావూరి వెంకన్న మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మండలం లోని తుమ్మడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న ఆయన మండల నోడల్ అధికారికిగా ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వర్తించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పీఆర్‌టీయూ మండల అధ్యక్షు కార్యదర్శి పాంపాటి శ్రీనివాస్, మంత్రాల సురేందర్ రెడ్డి ,ఉపాధ్యాయులు గౌతమ్, మంద సైదులు ,కోటయ్య శ్రీధర్, వెంకట్ రెడ్డి ,యాదయ్య, శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓలను నియమించడం పట్ల హర్షం

నవతెలంగాణ-నూతనకల్

ప్రభుత్వం మండలానికి ఒక విద్యాశాఖ అధికారిని నియమించడంపట్ల డిటిహెచ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన జిల్లాలకు జిల్లా విద్యాశాఖ అధికారులు కొత్తగా ఏర్పడిన మండలాలకు మండల విద్యాశాఖ అధికారులపోస్టులను కూడా మంజూరు చేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్రహం, దేవేందర్,రవి కుమార్,యాదగిరి, రాములు, వెంకటేశ్వర్లు, కొరివి మధు, ఎస్ కె సైదులు తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్ క్లబ్ సభ్యత్వాల నమోదు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్గొండ ప్రెస్ క్లబ్ సభ్యత్వం కోసం అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సీనియర్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, నల్లగొండ జిల్లా టియుడబ్లుజె (ఐజెయు) అధ్యక్షుయు గార్లపాటి కృష్ణారెడ్డి తెలిపారు. నల్గొండ లోని స్థానిక టీఎన్జీవోఎస్ భవన్లో లో జర్నలిస్టులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు.నల్గొండ టౌన్ లో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న పత్రికల సంపాదకులు, కెమెరామెన్లు, ఫోటోగ్రాఫర్లు, ఎడిషన్ ఇన్‌చార్జీలు, డెస్క్ జర్నలిస్టుల తోపాటు నల్గొండ టౌన్ లో వివిధ హోదాలో పనిచేస్తున్నటు రిపోర్టర్ లు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై నల్గొండ ప్రెస్ క్లబ్ సభ్యత్వం నమోదు ఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ప్రెస్ క్లబ్ అడక్ కమిటీ కన్వీనర్లు, కో కన్వీనర్లు, సభ్యులు, వివిధ పత్రికల జర్నలిస్టు పాల్గొన్నారు.



భగత్ సింగ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేశ్

నవతెలంగాణ-క్లాక్‌టవర్

భగత్‌సింగ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేశ్ కోరారు. బుధవారం స్థానిక దొడ్డి కొమురయ్య భవన్లో జయంతి ఉత్సవాల కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ఉరి కంభం ఎక్కిన మహనీయుడు షహీద్ భగత్ సింగ్ అన్నారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 26 నుండి అక్టోబర్ 10 వరకు వివిధ రకాల బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్, జిల్లా కమిటీ సభ్యులు కట్టా లింగస్వామి కర్లపూడి రాము, నాయకులు మాదాసు రావణ్, రఘువరన్, శివ, కిరణ్, నాగయ్య ,మహేష్, జగదీష్, యాదగిరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు లోనుపై అవగాహన

నవతెలంగాణ- దేవరకొండ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సేవాసదనంలో బుధవారం గంగిడి దామోదర్ రెడ్డి అధ్యక్షతన స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా దేవరకొండ బ్రాంచ్ లోనుపై అవగాహన కల్పించారు. బ్యాంక్ చీఫ్ మేనేజర్ పణీంద్ర,ఫీల్డ్ ఆఫీసర్ పున్న చేరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పెన్షనర్స్ అందరికి 76 ఏండ్ల వయస్సు వరకు 18 నెలల పెన్షనకు మొత్తం రుణమందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు యూనియన్ నాయకులు ఎస్ వి టి, కోశాధికారి అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, ఆడిటర్ వనం బుచ్చయ్య, గుమ్మడివెల్లి కోటయ్య, ముసిని వీరయ్య మోటమర్రి పురుషోత్తం తదితరులు పాలుగోన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ



నవతెలంగాణ - నిడమానూరు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో నిడమనూరు గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ముఖ్యంగా ఆరు ప్రధాన గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ,అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలు 300 రోజులు గడుస్తున్నా మూడు గ్యారెంటీలు కూడా అమలు చేయలేకపోయారని పేర్కొన్నారు. రెండు లక్షల రుణమాఫీ నేటికీ పూర్తి చేయలేకపోయారని, అనేకమంది అర్హత కలిగిన రైతులు రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఇస్తామన్న హామీలు అమలు చేయకుంటే కమ్యూనిస్టులు పేదల పక్షాన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు 1వ శాఖ కార్యదర్శిగా కోమండ్ల గురువయ్య ,2వ శాఖ కార్యదర్శిగా కొంచెం శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, పార్టీ మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ కోమండ్ల గురువయ్య, ఆకారపు నరేష్ ,కుంచెం శేఖర్ ,కోదండ కిరణ్ రాజ్, ముత్యాల కేశవులు, గుత్త శ్రీనివాస్ రెడ్డి ,చంద్రయ్య, వింజమూరు పుల్లయ్య ,ఇరిగి కోటయ్య, లాలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రాగిరెడ్డి మంగారెడ్డి కోరారు. గురువారం మండలంలోని రాయినిపాలెం గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రధానంగా నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం గ్రామస్థాయిలో ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. దేశానికి కమ్యూనిస్టు పార్టీలే ప్రత్యామ్నయం అని అన్నారు. పాలకుల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువకులు గుర్తించి ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని కోరారు. అనంతరం గ్రామ కార్యదర్శిగా కోన్‌రెడ్డి వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శి గా నిమ్మల వెంకన్న లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు పోలేపల్లి గోవింద్ రెడ్డి, పొలగాని లక్ష్మయ్య, చిలకల వెంకన్న పాల్గొన్నారు.



దందా రాజకీయాలకు చరమ గీతం పాడాలి



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

నేడు రాజకీయాల్లో కొనసాగుతున్న మద్యం, మనీ, గుండాగిరి , దందా రాజకీయాలకు చరమ గీతం పాడాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ పిలుపునిచ్చారు. బుధవారం నెమ్మికల్ లో జరిగిన ఆ పార్టీ మండల ప్లీనరీ లో ఆయన మా ట్లాడుతూ ప్రజల కోసం పని చేసే కొత్త తరం రాజకీయ నాయకత్వాన్ని తయారుచేసి పారదర్శకత్వం కూడుకున్న ప్రజాస్వామిక, సంస్కృతిని, సామాజిక న్యాయాన్ని సాధించడమే తమ లక్ష్యమని తెలిపారు. తాను నియోజకవర్గంలో సేంద్రీయ వ్యవసాయం లాంటి ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య రాజకీయాలకోసం గ్రామాలలో విద్యావంతులైన తటస్తులైన కొత్త తరాన్ని ప్రోత్సహిస్తూ జనసమితిని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ జిల్లా పార్టీ కార్యదర్శి బొడ్డు శంకర్, లీగల్సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, కో కన్వీనర్ వీరేష్ నాయక్ ,విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, మండల కోఆర్డినేటర్ జాతోత్ శ్రీనివాస్, రైతు సమితి నాయకులు పండు రాములు గౌడ్, సామ శ్రీనివాస్ రెడ్డి ,తగుల జనార్ధన్, వర్రె సైదులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ నియోజకవర్గం ఎంఈఓలు వీరే..

నవతెలంగాణ- దేవరకొండ

తెలంగాణ ప్రభుత్వం మండలానికి ఒక ఎంఈఓ చొప్పున నియమించిన ఆదేశాల ప్రకారం దేవరకొండ నియోజకవర్గం లో 8 మండలాలకు ఎంఈఓ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దేవరకొండ మండలానికి ఏ. మాత్రు నయక్, కొండ మల్లేపల్లి ఆర్ .నాగేశ్వరరావు, గుడిపల్లి సముద్రాల శ్రీనివాసులు, పీఏ పల్లి ఏ. వెంకటయ్య, గుండ్లపల్లి ఐ .గోపియా నాయక్, చందంపేట కే .చందర్ , నేరేడు గుమ్ము వి. రఘు, చింతపల్లి ఎస్ .అంజయ్య లను నియమించారు.

రోశమ్మ మృతి బాధాకరం

నవతెలంగాణ-మునగాల

మండలంలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మల్‌రెడ్డి రోశమ్మ మృతి బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.బుధవారం రోశమ్మ భౌతికకాయాన్ని ఆయన సందర్శించి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మృతురాలి కుమారుడు బీఆర్ఎస్ నాయకులు ప్రతాపరెడ్డితో తల్లి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, తాడువాయి సొసైటీ చైర్మన్ తొగరు సీతారాములు,బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ఎల్‌పీ.రామయ్య, మండల ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, కట్టా సతీష్,గౌని శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



వరిలో సస్యరక్షణ చర్యలు పాటిస్తే మంచి దిగుబడి సాధించొచ్చు

- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

వరిపైరుకు సస్యరక్షణ చర్యలు పాటిస్తే మంచి దిగుబడి సాధించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చిల్లపల్లి గ్రామంలోని వరిపైర్లను ఆయన పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ వరిపైరు సస్యరక్షణపై సలహాలు, సూచనలు అందించారు.ఈ సమయంలో ఆశించే చీడపీడలను ఎలా నివారించాలో కూడా రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డా.షేక్ జావేద్, వ్యవసాయ విస్తరణ అధికారి నిర్మల, రైతులు పాల్గొన్నారు.



అన్ని రకాల వడ్లకు బోనస్ రూ.500 ఇవ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా వరిధాన్యం క్వింటాల్‌కు బోనస్‌గా రూ.500 ఇస్తానన్న హామీని మాట మార్చి సన్నరకాల వరి ధాన్యానికే 500 రూపాయల బోనస్ ఇస్తానన్న ప్రకటనను వెంటనే విరమించుకొని అన్ని రకాల వరి ధాన్యానికి బోనసు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు.బుధవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డిగూడెంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ 13వ మహాసభ వారాల వీరారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.జిల్లాలోని సగం మండలాలతో పాటు భూదాన్ పోచంపల్లి మండలం నూటికి నూరు శాతం మూసీనీళ్లతో కేవలం దొడ్డోడ్లు మాత్రమే పండుతాయని, ఒక్క శాతం కూడా సన్న రకం (వరి ధాన్యం) వడ్లు ఈ ప్రాంతంలో పండవని మరి ప్రభుత్వమేమో కేవలం సన్నరకం వరి ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం చాలా దారుణమని తెలిపారు.దీంతో పోచంపల్లి ప్రాంత రైతాంగంతో పాటు మూసీ ప్రాంత రైతులంతా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని,పంట సహాయం అందించాలని, వరి కోత దశకు వచ్చినది కాబట్టి ధాన్యాన్ని కొనుగోలు కోసం ఇప్పటినుండే మార్కెట్లను సిద్ధం చేయాలని సూచించారు.ఈ మహాసభలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోటా రామచంద్రారెడ్డి, మంచాల మధు,మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, శాఖ కార్యదర్శి వారాల మల్లారెడ్డి, ఎరబోల వెంకటేశం, కళ్లెం లక్ష్మీనరసింహారెడ్డి, వారాల సురేందర్‌రెడ్డి, వారాల జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.



శ్రీ వెంకటేశ్వర వైద్యశాలలో తనిఖీ

- నోటీసులు అందజేశాం
- డీఎంహెచ్ఓ డాక్టర్ యశోధ
- నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-భువనగిరి

బయో మెడికల్ వ్యర్థాలను జనవాసాల మధ్య అనే వార్తకు స్పందించిన జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ యశోధ బుధవారం శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్‌ను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ నిర్లక్ష్యంగా జనవాసాల మధ్య వ్యర్థాలను పారవేయడాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.హాస్పటల్ వ్యర్థాలను తీసుకువెళ్లడానికి ప్రత్యేక అనుమతి ఉన్న ఇండస్ట్రీస్ వారికి అప్పజెప్పాలని సూచించారు.ప్రభుత్వనియమనిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్‌కు అపరాధరుసుంతో కూడిన నోటీసులు అందజేశారు.అనుమతి లేకుండా వ్యవహరిస్తే లేక వ్యర్థ పదార్థాలను బహిరంగ ప్రదేశాలలో పాడవేసినట్లయితే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైద్య శాఖ జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

నోటీసులు అందిస్తాం



మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్-ప్రసాద్.

తమ విచారణలో శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ వారు నిర్లక్ష్యంగా వ్యవహరించి బయో మెడికల్ పదార్థాలను పడవేసినట్లు తేలింది. నిబంధనల మేరకు వారికి నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ వైద్యశాలలు ఇతర సంస్థలు ప్రజలకు తీవ్ర అనారోగ్యం, దుర్గంధం వెదజల్లే బయోమెడికల్ వ్యర్థాలను ప్రత్యేకమైన పారిశుధ్య సిబ్బందితో తరలించాలి.

యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

- ఏడీఏ దేవ్‌సింగ్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఫర్టిలైజర్ దుకాణాదారులు యూరియాను నిర్ణీత ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ ఏడీఏ దేవ్‌సింగ్ అన్నారు. మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. రైతులకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో అన్ని పీఏసీఎస్ కార్యాలయాలో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. పీఏసీఎస్‌ల వద్ద 180.59 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ప్రయివేటు వ్యాపారుల వద్ద 478.36 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నట్లు తెలిపారు. నియోజకవర్గం పరిధిలో 1001 మంది రైతులకు రేషన్‌కార్డులు లేనివారు ఉండగా ఇప్పటివరకు 4855 మంది వివరాలను అప్‌లోడ్ చేసినట్టు తెలిపారు. ఇంకా 2143 మంది వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉందని, వీరు త్వరగా వివరాలు అందించి కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయించుకోవాలన్నారు. అదేవిధంగా ఇటీవల కురిసిన వర్షాలకు నియోజకవర్గం పరిధిలో మాడ్గులపల్లి, వేములపల్లి, దామరచర్ల మండలాల పరిధిలో 60.4హెక్టార్లలో 33శాతానికి పైగా పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించామన్నారు. రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని సూచించారు. అధికంగా యూరియా వాడడం వల్ల దోమపోటు అవకాశాలు ఉంటాయని తెలిపారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనలను విధిగా పాటించాలన్నారు. ఆయన వెంట ఏవో సైదానాయక్ ఉన్నారు.



కాంగ్రెస్ హామీలను నిలబెట్టుకోవాలి

- మాజీ మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-యాదగిరి గుట్ట

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి సూచించారు.యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని బుధవారం ఆయన కుటుంబసమ్మేతంగా కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను హైరానా చేస్తోందన్నారు.ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అభం శుభం తెలియని నిరుపేదల ఇండ్లను కూల్చుతూ రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టెక్నాలజీని ఉపయోగించి ముందుగా ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను ఫిక్స్ చేసి.. ఆ పరిధిలో ఉన్న నిర్మాణాల కూల్చివేతకు తగినంత సమయం ఇస్తూ నోటీసులివ్వాలే తప్ప హడావుడిగా కూల్చివేస్తే పేద ప్రజలు ఎటు పోవాలని ప్రశ్నించారు.ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఫెయిలైన ప్రభుత్వం.. వాటి నుండి ప్రజల దృష్టిని మరల్చడం కోసం హైడ్రా పేరుతో డ్రామాలు ఆడుతుందని ఆరోపించారు. ఇకనైనా సీఎం రేవంత్‌రెడ్డి తన వైఖరిని మార్చుకుని పారదర్శకంగా ముందుకు సాగాలని హితవు పలికారు. ఇండ్లు కూల్చివేయబడ్డ నిరుపేదలను మరోచోట డబుల్ బెడ్రూం ఇండ్లను కట్టివ్వాలని డిమాండ్ చేశారు.ఆయన వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



దేశ భవిష్యత్‌కు మార్క్సిజమే మార్గం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

దేశ భవిష్యత్‌కు మార్క్సిజమే మార్గమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభలో పాల్గొని మాట్లాడారు.దేశంలో నేడు మతతత్వం పెచ్చరెల్లిపోతుందన్నారు.ఈ దేశంలో విభిన్న కులాలు, మతాలు, ఉన్నాయని ఈ దేశస్తులంతా భారతీయులేనని తెలిపారు.బీజేపీ ప్రభుత్వం పరిపాలనలో, ప్రభుత్వ కార్యక్రమాల్లో మతవిద్వేషాలను రెచ్చగొడుతూ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. దేశ ప్రజలను విచ్ఛిన్నం చేసేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారనని తెలిపారు.ఈ విధానం దేశ భవిష్యత్‌కు మంచిది కాదన్నారు.దేశప్రజలంతా సుఖ సంతోషాతో ఉండాలంటే మార్క్సిజమే మార్గమన్నారు. జమిలి ఎన్నికలు పేరుతో రాష్ట్రాల హక్కులను కాలరాసేందుకు చూస్తున్నారని దేశంలో ఉన్న సెక్యులర్‌పార్టీలు, రాష్ట్రాల హక్కులను కాపాడేందుకు ప్రాంతీయ పార్టీలు ఏకమై జమిలి ఎన్నికలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. శాఖ కార్యదర్శిగా షేక్‌ఖాశీంను జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండలకార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల మురళి తిరిగి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శాఖ సభ్యులు షేక్ సైదా, బుద్ది బాలసైదులు, తేనె సీతారాములు, తేనెబాల సైదులు, కందుల వీరస్వామి, జిట్టేబోయిన అరవింద్, తేనెమహేష్, బుచ్చయ్య లింగయ్య, ఉపరాజు తదితరులు పాల్గొన్నారు.



గీత కార్మికులకు కాటమయ్య కిట్ల పై అవగాహన

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నకిరేకల్ ,కట్టంగూర్ ,కేతపల్లి మండలాలలోని గ్రామాల కల్లుగీత కార్మికులకు బుధవారం కాటమయ్య కిట్లపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేఫ్టీ మోకులను ఎలా ఉపయోగించాలో ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ స్టేషన్ అధికారి మధ్యల మల్లయ్య, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సంజీవ, నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్,నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు గౌడ్, చెవుగొని సీతా రాములు గౌడ్, కొండ వెంకన్న గౌడ్, రాచకొండ వెంకట్ గౌడ్, కొంపల్లి యాదయ్య గౌడ్, పరుశురాములు గౌడ్, మాధ సత్తయ్య గౌడ్, రమేష్ గౌడ్ మరియు సేఫ్టీ మోకు ట్రైనర్లు కాసాని సత్తయ్య గౌడ్, పొడిచేటి వీరయ్య గౌడ్, మోల్కపురి శ్రీకాంత్ గౌడ్, కారింగుల అంజయ్య గౌడ్, కాశయ్య గౌడ్, నకిరేకల్ కల్లు గీత సొసైటీ ఉపాధ్యక్షులు భూపతి వెంకట్ నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి చనగాని రవి గౌడ్, కోశాధికారి కొండ యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలోని ప్రకృతి అందాలను ఆస్వాదించండి

- బస్సులను ప్రారంభించిన డిఈఐఓ, డీఈఓ

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలోని ప్రకృతి అందాలను విద్యార్థులు చూసి తరిచించాలని డీఈఐఓ బాలు నాయక్,డీఈవో అశోక్ కుమార్ లు అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పర్యాటక కేంద్రాల సందర్శనకు వెళుతున్న బస్సులను బుధవారం స్థానిక జూనియర్ కాలేజీ లో వారు ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి బయలుదేరిన విద్యార్థులు మన ఊరి ప్రకృతి అందాలు మనం చూసామా అనే విషయాన్ని గమనంలోకి తీసుకుని జిల్లాలోని చింతలపాలెం మండలంలో గల పులిచింతల ప్రాజెక్టు పిల్లలమర్రి శివాలయం, దురాశ పల్లి లోని లింగమంతుల స్వామి దేవాలయం, నాగారం మండలంలోని ఫణిగిరి లో గల బుద్దిష్ట్ మ్యూజియం, మూసీ నది, చివ్వెంల మండలంలోని ఉండ్రుగొండ, మట్టపల్లి లోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, పాలకీడు మండలంలోని జాన్పాడు దర్గా, హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ లోగల అనంత పద్మనాభ స్వామి దేవాలయం, జాజిరెడ్డిగూడెం మండలంలోని అరవపల్లి గ్రామంలో గల లక్ష్మీనరసింహస్వామి దేవాలయాలను చూసి ఆస్వాదించాలని కోరారు. పర్యాటక కేంద్రాల సందర్శనకు 25, 26 ,27, మూడు రోజులు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలోని విద్యార్థులకు ఇట్టి అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి యాదయ్య, సిహెచ్ కృష్ణ, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, నవీన్, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



సామూహిక సెలవులు పెట్టిన గ్రామ కార్యదర్శులు

నవతెలంగాణ-దేవరకొండ

జిల్లాస్థాయిలో గ్రామ కార్యదర్శుల ఆర్థిక సమస్యలు, అధికారుల వేధింపులు, కార్యదర్శుల సస్పెండ్ కు నిరసనగా దేవరకొండ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సామూహిక సెలవులు పెట్టారు. తమ సమస్యలు పరిష్కారమయ్యేవరకు సామూహిక సెలవులకు అనుమతి ఇవ్వాలని బుధవారం ఎంపీడీవో నీలిమాకు సామూహిక సెలవుల పత్రం అందజేశారు. జిల్లాలోని సస్పెండ్ చేసిన కార్యదర్శులను, ఓపిఎస్ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. గత 9 నెలల నుండి విడుదల కావలసిన నిధులను మంజూరు చేయాలని, బదిలీ అయినా కార్యదర్శుల పాత గ్రామపంచాయతీలలో ఖర్చు చేసిన నిధులను తీసుకునేందుకు పంచాయతీరాజ్ నియమాల ప్రకారం ఆదేశాలు ఇవ్వాలని, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు ,ఎంఎస్ఓ ల బెదిరింపులు లేకుండా మంచి వాతావరణం కల్పించి విధులు చేసే విధంగా సహకరించాలని డిమాండ్ చేశారు.

మాడుగులపల్లి : మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సెలవులు కోరుతూ బుధవారం మండల అభివృద్ధి అధికారికి సామూహికంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సస్పెండ్ చేసిన కార్యదర్శులను,తొలగించిన ఓ పి ఎస్ ను వేంటేనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలనికోరారు. కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

పెద్దవూర : సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు పంచాయతీ కార్యదర్శులకు సామూహిక నెలవులకు అనుమతి ఇవ్వాలని పంచాయతీకార్యదర్శులు సంఘం సంఘం అధ్యక్షులు విజయ్ కుమార్ కోరారు. బుధవారం మండలంలోని ఎంపీడీఓ వినతిపత్రం అందజేసి మాట్లాడారు. నల్గొండ జిల్లాలో సస్పెండ్ చేసిన కార్యదర్శిలను తొలగించిన ఓసీఎస్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ముంతాజ్, నాగిరెడ్డి వెంకటేశ్వర్లు, లక్ష్మి, రాధ, మాదవి, సతీష్, శివ, శంకర్, పరమేష్, తదితరులు ఉన్నారు.



దేవరకొండలో..

శాలిగౌరారం : ఇటీవల సస్పెండ్ కు గురైన గుర్రంపోడ్ ఎంపీడీఓ , ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేకపోతే తాము సామూహిక సెలవుల్లోకి వెళతామని మండల పంచాయితీ కార్యదర్శులు బుధవారం ఎంపీవో పద్మ , సూపరింటెండెంట్ గాదరి సుందరయ్య కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పంచాయతీ కార్యదర్శుల సంఘం గౌరవ అధ్యక్షులు కెఎన్.చారి, అధ్యక్షులు చింత నరేందర్, ఉపాధ్యక్షులు జె. వెంకన్న, మహేశ్వరం విజయ్ కుమార్, పర్వతం కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారిగా సైదా నాయక్

నవతెలంగాణ-చిట్యాల

మండల విద్యాధికారిగా నియామకమైన మండల నోడల్ అధికారి పానుగోతు సైదా నాయక్ ను బుధవారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో తెలంగాణ పీఆర్‌టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంచరకుంట్ల సుధాకర్ రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిహెచ్ఎస్ హెచ్ఎం కరుణాకర్ రెడ్డి , గుండ్రంపల్లి హెచ్ఎం వెంకట రెడ్డి, బాదం బిక్షపతి, అంబటి సత్తయ్య పాల్గొన్నారు.



మడుగులపల్లి మండల విద్యాధికారిణిగా వెంకటమ్మ

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల నూతన ఎంఈఓగా సిహెచ్.వెంకటమ్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మాజీ మండల విద్యాధికారి బాలాజీ నాయక్ నూతన మండల విద్యాధికారి వెంకటమ్మకు బాధ్యతలు అప్పగించారు. నూతన మండలంగా ఏర్పడిన తర్వాత మండల విద్యాధికారి పోస్టు మంజూరు చేయడం పట్ల ప్రభుత్వానికి పీఆర్‌టీయూ మండలశాఖ పక్షాన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,కార్యదర్శులు నిరంజన్ రెడ్డి,సయ్యద్ రావుఫ్, వేములపల్లి మండల విద్యాధికారి శ్రీ భూక్య లక్ష్మణ పాల్గొన్నారు.జిల్లా బాధ్యులు,వేణుగోపాల్ రెడ్డి,శేఖర్ రెడ్డి,పున్నా పద్మ,కొండకిన్ శ్రీనివాస్ రెడ్డి,కట్ట లింగారెడ్డి,నన్నూరి వెంకట్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.



పసునూరి వెంకట్‌రెడ్డి ఆశయాలు సాధించేందుకు కృషి చేయాలి

నవతెలంగాణ-కేతపల్లి

తెలంగాణ సాయిధ రైతంగా పోరాట యోధులు అమరజీవి పసునూరి వెంకటరెడ్డి ఆశయాలు సాధించేందుకు యువత కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. కాసనగోడు గ్రామ శాఖ పదవ మహాసభ మంగళవారం రాత్రి టంగుటూరి వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటంలో నిజాం రజాకర్ సైన్యాల చేతిలో చిత్రహింసలకు గురై అసువులు బాసిన అమరవీరుడు పసునూరి వెంకటరెడ్డి పుట్టిన ఊరు ఈ మహాసభలో నూతన కార్యదర్శిగా టంగుటూరి వెంకన్న, సహాయ కార్యదర్శిగా చెరుకు రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు లకపాకరాజు, చెరుకుసత్తయ్య జడవెంకన్ననరసయ్య సతీషు రాము పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) చండూరు మండల కార్యదర్శిగా ధనంజయ గౌడ్

నవతెలంగాణ-చండూరు

మండలకేంద్రంలో నిర్వహించిన సీపీఐ (ఎం) మండల మహాసభలో మంగళ వారం మండల కార్యదర్శిగా జెర్రిపోతుల ధనంజయ గౌడ్‌ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కేంద్రంలో ప్రధాన రహదారిపై రోడ్డు అధ్వా నంగా తయారైందని, వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలనికోరారు. ఈ మహాసభలో పలు సమస్యల పరిష్కారాన్ని కోరుతూ తీర్మానం చేశారు.



మిర్యాలగూడ ఎంఈఓగా బాలునాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ


మిర్యాలగూడ ఎంఈఓగా బాలునాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం మండలానికి ఒక ఎంఈఓ ను నియమించడంతో అడవిదేవులపల్లి లో ఎంఈఓగా ఉన్న బాలు నాయక్ ను మిర్యాలగూడ కు బదిలీ చేశారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంఈఓగా ఉన్న బాలాజీ నాయక్‌ను దామరచర్ల ఎంఈఓ గా నియమించారు. కొత్తగా వచ్చిన ఎంఈఓ బాలు నాయక్ ను కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలు నాయక్ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కు కృషి చేస్తానన్నారు.



ఇన్‌చార్జి ఎంఈఓగా వెంకటాచారి

నవతెలంగాణ-మఠంపల్లి

మఠంపల్లి మండల ఇన్‌చార్జి ఎంఈఓగా వెంకటాచారి బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమండల విద్యాభివృద్ధికి,అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధుల సహకారంతో మండలంలో పదవ తరగతిలో మంచి రిజల్ట్ తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు.





హాస్పిటల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలోని ఏరియాస్పత్రిలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వాస్పత్రికి పరిశీలనకు వచ్చిన కలెక్టర్ హనుమంత్ కె.జెండగేకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రిని వంద పడకల ఆస్పత్రిగా మార్చి నూతన భవనాన్ని నిర్మించి ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు.కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. డాక్టర్లు స్థానికంగా రెగ్యులర్‌గా ఉండేలా ఆదేశించాలని, స్కానింగ్ మిషన్ అందుబాటులో ఉన్న టెక్నీషియన్ లేకపోవడంతో నిరుపయోగంగా ఉండి గర్భిణులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.రామన్నపేట - కొమ్మాయిగూడం రెవెన్యూ గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసే ఆదాని అంబుజా సిమెంటు పరిశ్రమను ఏర్పాటు చేసి ప్రజారోగ్యాన్ని దెబ్బతీయొద్దని కోరారు. పరిశ్రమ కాలుష్య తీవ్రతను పరిసర గ్రామాల ప్రజలందరికీ తెలియజేసేలా అవగాహన కల్పించేందుకు ప్రజాభిప్రాయ సేకరణకు సమయాన్ని పొడిగించాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిన ఆనంద్, మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, నాయకులు కందుల హనుమంతు, భావండ్లపల్లి బాలరాజు, శానకొండ వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ఎర్ర రవీందర్, కొమ్ము అంజయ్య, పల్లె సత్యం, గోగు లింగస్వామి తదితరులు ఉన్నారు.

వాగు దగ్గర రాకపోకలకు తిప్పలు

నవతెలంగాణ-మునగాల

నిత్యం కురుస్తున్న వర్షాలకు గణ పవరం వాగు దగ్గర ప్రజల రాకపో కలకు తీవ్ర ఇబ్బందిగా వుందని కొక్కిరేణి సీపీఐఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం పనులు నడుస్తున్న క్రమంలో ప్రజలు కొంతకాలంగా రాకపోకలకు తిప్పలు పడుతున్నారని చెప్పారు. బురదలో కనీసం టూ వీలర్ వెహికిల్స్ కూడా వెళ్లలేని పరిస్థితి వుందన్నారు. మండల పరిధిలోని రైతులు ప్రజలు, వ్యాపారస్తులు, విద్యార్థులు దారి సక్రమంగా లేక బాధలు పడుతున్నారని తెలిపారు. రోడ్డుకు సరైన మరమ్మతులు నిర్వహించి బ్రిడ్జి మీదుగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్‌అండ్‌బీ అధికారులను కోరారు.



PUBLIC NOTICE

All the public in general are here by informed that one **Sri Miryala Venkanna, S/o. Pichaiah, R/o. Keshavapuram H/o. Sanghem Village of Thungathurthy Mandal** proposing to mortgage his/her owned schedule property in faovur of **Shriram Finance Ltd.,Suryapet Branch** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Open Plot No. 80 and 81 to an extent of 200 Sq. Yards equivalent to 167.23 Sq.Meters in Sy.No. 12/Ee of Thungathurthy Revenue Village situated at Block No.3, Near MDO Office, Thungathurthy Gram panchayat, Thungathurthy Mandal, Suryapet District and bounded by:
North: 60 Feet Road
South: Plot No.156
East : 25 Feet Road
West : Plot No.79

M.ESHWAR KUMAR
B.Com.,(Hon's.) LL.B.
Advocate & Notary
Suryapet,Cell:9848198660.

లింకు డాక్యుమెంట్ పోయినది

నాతి శారద భర్త:అంజయ్య గ్రా॥ వెలిమినేడు, మం॥ చిట్యాల, నల్లగొండ జిల్లా. నా యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ నెం.13577/2019, 2633/18, 8119/17, 2256/17, 2703/16 ప్లాట్ నెం.7, సర్వే నెం.311/అ గల 100 గజాల ప్లాటు లింకు డాక్యుమెంట్లు వెలిమినేడు నుండి చౌటుప్పల్‌కు వస్తుండగా ఆటోలో పోయినది. దొరికినవారు సెల్: 9848721814 కు తెలియజేయగలరు.

డాక్యుమెంట్ పోయినది

గౌరిదేవి రాజు తండ్రి: హుస్సేన్, గ్రా॥ చెర్వుగట్టు,మం॥ నార్కట్‌పల్లి, నల్లగొండ జిల్లా. నా యొక్క ఇంటి డాక్యుమెంట్ రిజిష్టర్ సేల్‌డీడ్ నెం.11236/2016 ద్వారా ఖరీదు చేసినారు. దీని యొక్క లింక్ డాక్యుమెంట్ నెం.6567/2006 ఒరిజినల్ కాపీ నల్లగొండ బస్టాండ్ నుండి వి.టి.కాలనీ పోవు మార్గంలో మధ్యలో పోయినది. దొరికినవారు సెల్: 9640264509 కు తెలియజేయగలరు.

మహారాజశ్రీ గౌరవ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు కోదాడ
ఓ.యస్.నెం.98/2024

బిట్వీన్:
మహంకాళి పున్నమ్మ మరియు ఇతరులు ....వాదులు
మరియు
1. మహంకాళి రాములమ్మ
2. ఎవరికి సంబంధించితే వారికి ....ప్రతివాదులు

నోటీసు

పైన తెలిపిన వాదులు కీ.శే. మహంకాళి మురళిగారికి భార్య,కొడుకు, కూతురు అయి ఉన్నారు. ప్రతివాది రాములమ్మ తల్లి అయి ఉన్నది. కీ.శే. మహంకాళి మురళి గారు మరణించినారు. వారికి వాదులు, ప్రతివాది తప్ప ఇతర రక్త సంబంధీకులు ఎవరూలేరు. కావున వాదులను మరియు ప్రతివాదిని కీ.శే.మహంకాళి మురళి గారి చట్టబద్ధమైన వారసులుగా ప్రకటించమని పైన పేర్కొన్న కోర్టువారి ఎదుట దావా వేసియున్నారు. ఇట్టి దావా తేది:14.10.2024 న వాయిదా ఉన్నది. ఇట్టి దావాపై ఎవరికైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల ది. 14.10.2024 న ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని పైన పేర్కొన్న కోర్టువారి ఎదుట హాజరుకాగలరు. లేనిచో మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)
కాటి రేణు న్యాయవాది
సెల్: 9133435445.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT NAKREKAL
O.S.NO. 40 OF 2021

Between:-
Akula Mallaiah @ China Mallaiah & another ...Petitioners/plaintiffs
AND
Tahasildar, Shaligouraram mandal, Nalgonda district & others ...Respondents/defendants

To,
Teepireddi Venkat Reddy S/o. Late Seetha Ram Reddy, age:53 years, Occu: agriculture,R/o Manimadde, Village of Shaligouraram Mandal, Nalgonda District D.No.4

Take Notice, that the above named petitioner/plaintiff filed the above I.A. in the above suit for declaration of title and grant of per petual injunction against you and others and the said case is stood posted on 21-10-2024, for your appearance in the above case and you are hereby directed to appear in person or through advocate duly instructed, before the Hon'ble Junior Civil Judge Court, Nakrekal, on 21-10-2024, at 10-30. A.M., without fail, if you failed to appear, the matter will be decided against you as per law.

// By the Order of the Court //
PAGADALA MADAN MOHAN
ADVOCATE,NAKREKAL.
Cell: 9494658079.

పార్టీలకతీతంగా ప్రజాపాలన

నవతెలంగాణ-అర్వపల్లి

పార్టీలకతీతంగా ప్రజా పాలన ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండలంల్నఇ బొల్లంపల్లి గ్రామానికి చెందిన గద్దగూటి సాయన్నకు సర్జరీ సంబంధించిన ఎల్ఓసి చెక్కు రూ. 250000 వేల చెక్కును యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కేసాని రాహుల్ ఎమ్మెల్యే చేతుల మీదుగా గద్దగూటి సాయన్న చిన్న కుమారుడు గద్దగూటి మదూకర్ కు అందజేశారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓలు

చివ్వెంల : చివ్వెంల మండల విద్యాధికారిగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు జి. కళారాణి బుధవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి పెడతానని పేర్కొన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. కళా రాణికి ఉపాధ్యాయ సంఘాలు అభినందనలు తెలిపారు.

నేరేడుచర్ల: నేరేడుచర్ల మండల మండల విద్యాధికారిగా పుట్లూరు సత్యనారాయణ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగాుండల అభివృద్ధి అధికారి సోమ సుందర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.పుట్లూరు సత్యనారాయణరెడ్డి ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దిర్శించర్ల ప్రధానోపాధ్యాయులుగా,మండల నోడల అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎల్ శ్రీనివాస్, పరశురాములు, బాలు, మామిళ్ళ శ్రీనివాస్ రెడ్డి, కొణతంవెంకటరెడ్డి, యంకొండయ్య పాల్గొన్నారు.

మద్దిరాల: మద్దిరాల మండల ఎంఈఓగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తండు వెంకట్ నారాయణ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో నూతనకల్ ఎంఈఓ రాముల నాయక్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రేపాక లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

బురకచర్ల గ్రామ కార్యదర్శి సస్పెండ్

నవతెలంగాణ-మోతే

మండల పరిధిలోని బుర్కచర్ల గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్ సస్పెండ్ అయినట్లు ఎంపీడీవో ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సేవేముల మండల పరిధిలోని గాయవారిగూడెం గ్రామానికి చెందిన ఇతను ప్రభుత్వ భూమిని పట్టా చేసుకోవటంతో కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో నివాసముంటున్న గుడిమల్ల సతీష్ 32 సంవత్సరాలు మధ్యాహ్నం పట్టణంలోని కోదాడ పెద్ద చెరువులో చేపలు పట్టేందుకు తన భార్య అపర్ణ మరియు బావమరిది భద్రయ్య తో కలిసి చేపలు పట్టేందుకు వెళ్లారు విద్యుత్ వైరుతో చేపలు పట్టేందుకు ప్రయత్నిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై సతీష్ ప్రాణాపాయ స్థితిలో ఉండగా అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ప్రాణాలు కోల్పోయాడని డాక్టర్లు తెలిపారు మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

27న విద్యార్థి మహా గర్జనను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మునుగోడు

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థుల మిస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 27న హైదరాబాదులో తలపెట్టిన విద్యార్థి మహా గర్జన కార్యక్రమాన్ని విద్యార్థులు విజయవంతం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి మహాగర్జన కార్యక్రమానికి డీవైఎఫ్ఐ పూర్తిస్థాయిలో మద్దతు ఉంటుందని తెలియజేశారు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ఎస్ఎఫ్ఐ పాత్ర ఎనలేనిదని కొనియాడారు, పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని అనేక పోరాటాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు కట్ట వెంకన్న, ప్రేమ్ సాగర్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఠాగూర్ విద్యార్థుల స్వచ్ఛత ర్యాలీ

నవతెలంగాణ-చిట్యాల

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఠాగూర్ విద్యాలయం కు చెందిన విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. కనకదుర్గ సెంటర్లో మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారి పై ఉన్న చెత్తను ఉపాధ్యాయులుశుభ్రం చేశారు. పట్టణాన్ని గ్రీన్ సిటీ గా తయారు చేయడానికి పట్టణ పౌరులు తమ వంతు కృషి చేయాలని పాఠశాల ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, నమ్ముల ఆనంద కుమార్, బత్తుల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

బస్తీ దవాఖానలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు.బుధవారం ఆయన మున్సిపాలిటీపరిధి రాంపురంలోని బస్తీ దవాఖానను తనిఖీ చేసి మాట్లాడారు.దవఖానాలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి డాక్టర్ సాయిరాంను అడిగి తెలుసుకున్నారు.దవాఖానలో సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నట్లు మందులు కూడా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుండి సరఫరా కావడం లేదని డాక్టర్ సాయిరాం మున్సిపల్ చైర్మెన్ దృష్టికి తీసుకురాగా డీఎంహెచ్ఓ కోటాచలంతో ఫోన్‌లో మాట్లాడారు. త్వరలో బస్తీ దవాఖానకు సరిపడా సిబ్బందిని నియమిస్తామని మందులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ హామీ ఇచ్చారన్నారు. దవాఖానలో నీటి సౌకర్యం కూడా లేక ఇబ్బందులు పడుతున్నట్లు డాక్టర్ తెలపడంతో వెంటనే మున్సిపల్ సిబ్బందితో బోర్ నుండి వాటర్‌ట్యాంకుకు నీటిసరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఆయన వెంట మున్సిపల్ వైస్‌చైర్మెన్ అలక సరిత,కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కొనతం చినవెంకట్‌రెడ్డి, 8వ వార్డ్ కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత నగేష్ ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్యదర్శి పై ఎంపీడీవోకు ఫిర్యాదు

నవతెలంగాణ-తుంగతుర్తి

తన తండ్రి నిర్మించిన ఇంటిని తనకు తెలియకుండా తన అన్న పంచాయతీ కార్యదర్శితో కుమ్మక్కై గ్రామపంచాయతీలో రికార్డులను మార్చారని ఆరోపిస్తూ ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. బాధితుడు గుజ్జ వేణు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన గుజ్జ రామయ్య గత 15 సంవత్సరాల క్రితం మండల కేంద్రంలోని మద్దిరాల రోడ్డుకు నివాస గృహాన్ని నిర్మించాడని తెలిపారు. 2021లో మా నాన్న రామయ్య అనారోగ్యానికి గురై మరణించాడని తెలిపారు. మేము ముగ్గురం అన్నదమ్ములమని ఇంటి స్థలం పంపిణీ కూడా జరగలేదని ఇంటి పంపకం విషయంలో చాలాసార్లు తగాదాలు కూడా జరిగాయని వివరించారు.పెద్దన్నయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడని తెలిపారు.తాను జీవనోపాధి నిమిత్తం హైదరాబాదులో ఉంటున్నానని తాను లేని సమయంలో అన్న భాస్కర్ అప్పటి గ్రామపంచాయతీ కార్యదర్శి భీమారెడ్డి తో కుమ్మక్కై గ్రామపంచాయతీ రికార్డులలో వైట్నర్ ఉపయోగించి తను అన్న పేరు రాయించారని అన్నారు.రికార్డులో మానాన్న పేరు గుజ్జ రామయ్య పేరును వైట్నర్ తో దిద్ది తన భాస్కర్ పేరు రికార్డులలో రాయించుకున్నాడు అని ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఎలాంటి డెత్ సర్టిఫికెట్ వారసత్వ సర్టిఫికెట్ లేకుండా పంచాయతీ కార్యదర్శి రికార్డులలో పేరు ఏ విధంగా మారుస్తాడు అని ప్రశ్నించారు. ఎంపీడీవో కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి మడిపెద్ది శ్రీనివాస్ కు అందజేశారు.

గ్రామపంచాయతీ కార్యదర్శి వివరణ

ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు వివరణ కోరగా తాను ఇటీవల బదిలీలో వచ్చానని తెలిపారు. రికార్డులలో వైట్నర్ ఉపయోగించి పేరు మార్పిడి జరిగిందని తెలిపారు. విషయాన్ని ఉన్నతాధికారులకు తెల్పనున్నట్లు తెలిపారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే చిత్తశుద్ధితో అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిరికొండ శ్రీను కోరారు. బుధవారం మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో జరిగిన పార్టీ గ్రామశాఖ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న నేటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు.అనంతరం సీపీఐ(ఎం) కల్లూరు గ్రామశాఖ కార్యదర్శిగా బుడిగ ధనుంజయగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో ఆ పార్టీ నాయకులు బుడిగలింగయ్య, కటికోలఅంజయ్య, ఉబ్బెల్లివెంకటయ్య,సిరికొండ శ్రీను,రెడ్డిపల్లి సైదులు,సిరికొండసత్యం, పగిడిపల్లిరమణ, పల్లెపంగబాబు,పగిడిపల్లి సైదులు, జూలకంటి సీతన్న, బుడిగే రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

'చిలుకూరు సహకారసంఘానికి తాళమేసినంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావు'

నవతెలంగాణ-చిలుకూరు

సహకార సంఘానికి తాళం వేసినంతమాత్రాన సమస్యలు పరిష్కారం కావాలని కోదాడ సీఐ రజితారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సహకార సంఘానికి సిబ్బందిని లోపల వేసి బయట తాళం వేయడంతో విషయం తెలుసుకున్న కోదాడ సీఐ సంఘటన స్థలానికి చేరుకొని తాళం తీసి సిబ్బందిని రిలీవ్ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. సహకార సంఘంలో 45 మంది రైతులకు రుణమాఫీ కాకపోవడం వలన సమస్యలను పరిష్కరించుకోవాలి కానీ సిబ్బందిపై ఆగ్రహంతో సంఘానికి తాళం వేయడం మంచిది కాదన్నారు.అనంతరం సీఈఓ లక్ష్మీనారాయణతో మాట్లాడుతూ నూతనంగా తీసుకున్న వారు మాత్రమే మిగిలారని తెలిపారు. రైతుల ఆవేశంతో గతంలో తీసుకున్నామని కొత్తగా తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.విషయాన్ని పైఅధికారులకు తెలియజేస్తామని చెప్పడంతో రైతులు సద్దుమణి గారు. తాళం వేసిన రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది. సొసైటీ డైరెక్టర్లు. రైతులు. సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సరైన పద్ధతిలో ఓటరూ లిస్ట్ ప్రక్రియ జరగడం లేదు

నవతెలంగాణ-చింతలపాలెం

సరైన పద్ధతిలో ఓటర్ లిస్ట్ ప్రక్రియ జరగడం లేదని, అధికారుల పనితీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మోర్తాల వెంకటరెడ్డి అన్నారు. దొంగ ఓటర్ లిస్ట్ తయారు చేశారని బుధవారం తహసీల్దార్ పిర్యాదు చేశారు. చింతలపాలెం మండలం చింతలపాలెం గ్రామపంచాయతీ ఓటర్ లిస్టులో దొంగలు పడ్డారని కొత్త ఓటర్ల దొంగలు పడ్డారన్నారు.ఇప్పుడు కొత్తగా ఫామ్ (8) ఫారంతో వేరే మండలంలోని గ్రామాల్లో ఉన్న ఓట్లను తొలగించుకుని చింతలపాలెం గ్రామంలో ఎటువంటి ఆధార్ కార్డు ప్రూఫ్ లేకుండా ఓటర్ లిస్టులో పేర్లు నమోదు చేసుకుంటున్నారు. ఓటర్ లిస్ట్ లో దాదాపుగా 150 పేర్లు వివాహమైన వారిపేర్లు, రెండు చోట్ల ఓటు హక్కు కలిగిన వారి పేర్లు ఆధారాలతో సహా కలెక్టర్ పరిశీలించి లిస్టును పూర్తిగా ప్రక్షాళన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు షేక్ మైబల్లి, సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి కే సుందర మౌలేశ్వర్‌రెడ్డి, గ్రామశాఖ కార్యదర్శి జే పుల్లయ్య, తదితరులు ఉన్నారు.

గ్రామాలలో పరిశుభ్రతకోసం కష్టపడే కార్మికులకు సన్మానం

నవతెలంగాణ-చింతలపాలెం

గ్రామాలలో పరిశుభ్రతకై కష్టపడే కార్మికులకు సన్మానం చేయడం జరిగిందని జిల్లా పరిషత్ సీఈఓ అప్పారావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా చింతలపాలెం గ్రామపంచాయతీ నందు పంచాయతీ కార్మికులకు హెల్త్ చెకప్ చేయడంతో పాటుగా గ్రామాలలో పరిశుభ్రతకై కష్టపడే కార్మికులకు సన్మానం చేసి వారికి మెడిసిన్స్, సబ్బులు, కొబ్బరినూనె అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి భూపాల్ రెడ్డి, ఏపీఓ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి నాగుల్ మీరా, కొత్తగూడెం కార్యదర్శి ప్రవీణ్, ఏఎన్ఎం కళ్యాణి, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మందోల్లగూడెం గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మందోల్లగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ మంగళవారం రాత్రి నిర్వహించారు.ఈ మహాసభలో నూతన కార్యదర్శులను ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా ఇట్టబోయిన శేఖర్,కొండే అంజయ్య, కూరెళ్ళ సంజీవరెడ్డి,సహాయ కార్యదర్శులుగా ఎండి అబ్బాస్, గంగాదేవి శేఖర్,దేవరకొండ శ్రీధర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఉమ్మడి కార్యదర్శి చనిపోయిన వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం, గ్రామ కమిటీ సభ్యులు కాటబత్తిని భీమయ్య, వల్లూరి రామస్వామి, బుర్రి లింగారెడ్డి, కొండే నర్సింహ, తంగెళ్ల నర్సింహ, గుడిసె మల్లేశం,వల్లూరి ఐలయ్య, కందాటి సత్తిరెడ్డి,గుడిసె నరసింహ, నీల జంగులు, గంగాదేవి నరసింహ, ఇట్టపోయిన శివ, కాటం స్వామి, గొర్రె భాస్కర్‌రెడ్డి,మంద నర్సిరెడ్డి, గొర్రె శ్రీనివాసరెడ్డి,బుర్రి యాదిరెడ్డి, చనిపోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పెద్ద కొండూరు గ్రామ శాఖ కమిటీల ఎన్నిక

చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామ శాఖ 18వ మహాసభ నిర్వహించారు.పెద్ద కొండూరు ఉమ్మడి గ్రామ శాఖ కార్యదర్శిగా జక్కిడి రమణారెడ్డి,సబ్ శాఖ ఒకటవ కార్యదర్శిగా సంజీవ లక్ష్మయ్య, రెండవ కార్యదర్శిగా గూడూరు మురళీధర్‌రెడ్డి,ఉమ్మడి సహాయ కార్యదర్శిగా కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లాకమిటీసభ్యులు బూర్గు కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు భావాలను ప్రతి ఒక్కరూ పుణికి పుచ్చుకోవాలని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలుపు కోసం కృషి చేయాలని కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కమిటీ సభ్యులు జక్కిడి రాంరెడ్డి, బోయ యాదయ్య, రంగారెడ్డి, జిల్లా నాయకులు జక్కిడి అనిల్‌రెడ్డి, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపుల నిర్మూలన కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బెల్ట్ షాపుల నిర్మూలన కమిటీని ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించారు. ఇక నుండి గ్రామంలో ఎవరు కూడ బెల్ట్ షాపులను నిర్వహించరాదని తీర్మానం చేశారు.ఈ కార్యక్రమానికి ఎస్ఐ రంగారెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలో బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని,ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గ్రామంలో బెల్ట్ షాపుల నిర్మూలన కమిటీని ఏర్పాటు చేయడం పట్ల కమిటీ సభ్యులను, గ్రామస్తులను ఆయన అభినందించారు. ఎస్ఐ రంగారెడ్డిని, మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాసును గ్రామస్తులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొట్టం రవేష్,గ్రామ శాఖ అధ్యక్షులు ఇడగోని వెంకటేష్,కొట్టం శీను, రమేష్, జంగయ్య, నజీర్, సతీష్ యాదయ్య, ఉషమ్మ అండాలు, నిర్మలమ్మ, నాగమణి మిశ్రీన్, సీపీఐ నాయకులు చెల్లం పాండురంగారావు, మాజీ ఎంపీటీసీ యాదయ్య, బాలకిషన్, నరసింహ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మంత్రి కలెక్టరేట్‌కు రాక 9 నెలలు

- సమీక్షలు, సమావేశాలు లేక నిలిచిపోతున్న అభివృద్ధి
- ఇప్పటికే రెండు సార్లు సమీక్షలు వాయిదా
- సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలపై మంత్రి చిన్నచూపు?



నవ తెలంగాణ-సూర్యాపేట

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 9 నెలలు పూర్తి కాగా, జిల్లాలో ముఖ్యమైన అంశాలపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్సాహం చూపకపోవడం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. మంత్రి పదవిలోకి వచ్చినప్పటి నుంచి సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి ఆయన ఇప్పటి వరకు రాకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికే కలెక్టరేట్‌లో రెండు సార్లు సమీక్ష సమావేశాలు జరగాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల వాటిని వాయిదా వేస్తూ వచ్చిన పరిస్థితి ప్రజల్లో విమర్శలకు దారితీస్తోంది. అధికారులతో కలిసి సమస్యలు పరిష్కరించేందుకు జరగాల్సిన సమీక్ష సమావేశాలకు మంత్రి హాజరు కాని సమయంలో, పలు ముఖ్యమైన అంశాలు పరిష్కారాన్ని ఎదురుచూస్తున్నాయి. ముఖ్యంగా జిల్లాలోని కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గాలు మినహాయిస్తే సూర్యాపేట,తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు వంటి పలు అంశాలు అటకెక్కుతున్నాయని స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు అభిప్రాయ పడుతున్నారు. మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజల సమస్యలను దగ్గరగా చూస్తూ వాటి పరిష్కారానికి ముందుకు రాకపోవడం విశేషం.

మంత్రి కలెక్టరేట్ కు రాక 9 నెలలు- కుంటుపడుతున్న అభివృద్ధి...

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత, సూర్యాపేట ,తుంగతుర్తి నియోజకవర్గాల అభివృద్ధి కార్యక్రమాలు కొంత వెనుకబడ్డాయి. ముఖ్యంగా మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి గత 9 నెలలుగా సూర్యాపేట కలెక్టరేట్ కి రాకపోవడంతో, పరిష్కారాలు లేకపోవడం, స్థానికంగా సమీక్షలు, సమావేశాలు జరగకపోవడం వంటి అంశాలు దృష్టికి వస్తున్నాయి.

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ప్రధానంగా జరుగుతున్న అభివృద్ధి పనులు ఆలస్యం అవ్వడంపై ప్రజలలో నిరాశ వ్యక్తం అవుతోంది. ప్రధాన సమస్యలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు, నీటి సదుపాయాలు, రోడ్లు, విద్య, ఆరోగ్య సేవల రంగాలలో అభివృద్ధి లేకపోవడమే ఇందుకు నిదర్శనంగా కనిపిస్తున్నాయి.ఇప్పటివరకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మధ్య సమన్వయం సరిగా లేకపోవడం వల్ల ముఖ్యమైన సమస్యలు పరిష్కారం కాని పరిస్థితి ఉంది.మంత్రి గా ఆయన నియోజకవర్గాలలో సమీక్షలు నిర్వహించడం ద్వారా స్థానిక అవసరాలను తెలుసుకోవడం ,అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం చాలా అవసరం.

కలెక్టరేట్‌లో సమీక్షలకు మంత్రి రాకపోవడం-అభివృద్ధి పనులపై ప్రభావం...

జిల్లాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టరేట్ కార్యాలయానికి రాకుండా సమీక్షా సమావేశాలకు ఆలసత్వం వహించడం వల్ల జిల్లా అభివృద్ధి పనులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అధికారులతో సమీక్షా సమావేశాలు వాయిదా పడుతూ రావడం, మంత్రి వ్యక్తిగత కారణంగా జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోతున్నాయి. సమీక్షలు, సమావేశాలు లేకపోవడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు స్తంభించిన పరిస్థితి నెలకొంది. కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన సమీక్షలు జిల్లాలో అనేక ప్రాజెక్టులు, వనరుల కేటాయింపులు, ప్రజా సంక్షేమ పథకాలు వంటి అంశాల్లో కీలకంగా ఉంటాయి.గత ఆగస్టు 6 వ తేదీన కలెక్టరేట్ లో మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని పి. ఆర్వో మెస్సేజ్ పెట్టిన కొద్ది సేపట్లోనే వెంటనే మంత్రి కార్యక్రమం వాయిదా అంటూ మరో మెస్సేజ్ పెట్టిన వైనం నెలకొంది. అదేవిధంగా మంగళవారం కలెక్టరేట్ లో మంత్రి సమీక్షలు ఉంటాయని మెస్సేజ్ పెట్టారు...కొద్దిసేపు తర్వాత ప్రోగ్రామ్ క్యాన్సిల్ అని మరో మెస్సేజ్ ను పెట్టారు...ఈ రకంగా రెండు సార్లు కలెక్టరేట్ లో మంత్రి మీటింగ్ లు వాయిదా పడటం గమన్హార్%శీ%.కానీ మంత్రి రాకపోవడం వల్ల ఈ సమీక్షలు జరగకపోవడం, కొన్ని అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోవడం, కొన్ని ఆలస్యమవడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి.సంవత్సరం ప్రారంభంలోనే జిల్లాకు కేటాయించాల్సిన నిధులు, పనుల కేటాయింపులపై కూడా స్పష్టత లేకపోవడంతో అధికారులు నిర్ణయాలు తీసుకోలేని స్థితి నెలకొంది. ఫలితంగా జిల్లాలో ప్రధానమైన అభివృద్ధి పనులు ఆలస్యం అవుతున్నాయి. అభివృద్ధి పనులపై మరింత దృష్టి పెట్టి, సమీక్షా సమావేశాలకు హాజరై కార్యాచరణ చేయాలని మంత్రి ని ప్రజలు కోరుతున్నారు.



సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలపై మంత్రి చిన్నచూపు?

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 9 నెలలు గడుస్తున్నప్పటికీ, సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట ,తుంగతుర్తి నియోజకవర్గాలు తగిన ప్రాధాన్యం పొందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన అధిక సమయాన్ని ,నిధుల కేటాయింపులను ప్రధానంగా కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలకే కేంద్రీకరించడం, సూర్యాపేట ,తుంగతుర్తి నియోజకవర్గాల పట్ల చిన్న చూపు చూస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులు, విద్యా ,ఆరోగ్య రంగాల్లో కొరతలు ఉన్నాయి. కొన్ని ప్రధాన రహదారుల పునర్నిర్మాణ పనులు ఆలస్యం అవ్వడం, నీటి సరఫరాలో సాంకేతిక సమస్యలు తలెత్తడం వంటి విషయాలు ప్రజల భవితవ్యంపై ప్రభావం చూపుతున్నాయి.ఈ నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు ఆలస్యం అవుతున్నాయని ప్రజాప్రతినిధులు ,స్థానిక నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా, తుంగతుర్తి నియోజకవర్గం, సూర్యాపేట పట్టణం వంటి ప్రాంతాల్లో ప్రజా అవసరాలకు తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల అక్కడి ప్రజలు విసుగెత్తిపోతున్నారు.ప్రజలు మంత్రికి తమ సమస్యలు తెలియజేయాలని చాలా ప్రయత్నించినా, ఆయన తగిన స్పందన లేకపోవడం ప్రజా అసంతృప్తికి దారితీస్తోంది.ఈ పరిస్థితుల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మొత్తం సమగ్ర అభివృద్ధి కోసం సమన్వయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.రాజకీయాల్లో ప్రాంతీయ సమతుల్యత అవసరం. సూర్యాపేట ,తుంగతుర్తి నియోజకవర్గాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం, అక్కడి అభివృద్ధిని అటకెక్కించడం ద్వారా అవి వెనుకబాటుకు చేరే ప్రమాదం ఉందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించడం బాధ్యతగా ఉంటుంది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన బాధ్యతలను మరింత చురుగ్గా నిర్వహించి, ప్రజా సమస్యలపై కార్యాచరణలో పాల్గొంటే సూర్యాపేట, తుంగతుర్తి లలో పరిస్థితులు మెరుగుపడతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ప్రజలు వారి సమస్యల పరిష్కారానికి నిరీక్షిస్తున్నారు. కానీ మంత్రి చేతులెత్తేసినట్లుగా అనిపిస్తోంది. "మొఖం చాటేస్తున్నారు" అనే ఆరోపణలు వినిపిస్తుండగా, దీనిపై ఆయన స్పందించడం ఎంతైనా అవసరమని భావిస్తున్నారు.

29న రాష్ట్ర విద్యా వ్యవస్థ సమాలోచన సదస్సు

- టిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మెన్ ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి

నవతెలంగాణ-సూర్యాపేట

మిషన్ ఎడ్యుకేషన్ తెలంగాణ పేరుతో ఈనెల 29న నల్లగొండలోని ప్రభుత్వ లెక్చరర్ భవన్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థ సమాలోచన సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక శ్రీ సాయి త్రివేణి డిగ్రీ, పిజి కళాశాలలో కరపత్రంవిడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన ఉద్యమ సంస్థ తెలంగాణ లెక్చరర్ ఫోరమని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాధనలో కీలక భూమిక పోషించిందన్నారు. మూడేళ్ల నుంచి జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఇతర కళాశాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాక కళాశాలల యాజమాన్యాలు,కళాశాలలో పనిచేసే అధ్యాపకులు, విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లుగా టిఎల్ ఎఫ్ దృష్టికి వచ్చిందని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెసర జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గంజికుంట్ల గోపీనాథ్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు ఉపేందర్, జిల్లా అధ్యక్షుడు ఎల్. నాగేశ్వరరావు,బెంజారపు రమేష్ గౌడ్,బయ్య దేవేందర్ యాదవ్, ముజీబ్, కళాశాల డైరెక్టర్ అనిల్ కుమార్, అధ్యాపకులు ఉయ్యాల నర్సయ్య, జె. వెంకట్ రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, మల్సూర్,ఆవుల అంజయ్య, వెంకట్, మల్లారెడ్డి, లింగయ్య, రవళి, సంతోష్, డార్కస్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పిల్లలకు ప్రభుత్వం అందించే ఆహారాన్ని అందించాలి

నవతెలంగాణ-అర్వపల్లి

అంగన్వాడి పిల్లలకు తప్పకుండా ప్రభుత్వం అందించే పౌష్టికమైన ఆహారాన్ని అందించడం వల్లవారి ఎత్తు బరువుకు ఉపయోగంగా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ టి శ్రీజ అన్నారు. మండలంలోని తిమ్మాపురం గ్రామంలో సెంటర్‌లో మెడికల్ అసెస్మెంట్ పిల్లల యొక్క ఎత్తు బరువు పిల్లలకు మెడికల్ అసెస్మెంట్ నిర్వహించారు. వైద్యం కాలు తగిన పరీక్షలను నిర్వహించారు తగిన సూచనలు తల్లిదండ్రులకు బాలామృతం ఉపయోగాలను ఎలా ఉపయోగించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మణిదీప్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ అనిత హెల్త్ సూపర్వైజర్ లలిత ఏఎన్ఎం దుర్గమ్మ అంగన్వాడీ టీచర్లు పరమేశ్వరి, రాధా, అరుణ ఆశ వర్కర్లు ఆయాలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ఎత్తు బరువు పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

గ్రామ ఆరోగ్య పరిశుభ్రత పోషకాహార దినం ప్రణాళికలో భాగంగా బుధవారం తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో మెడికల్ అసిస్మెంట్ పిల్లల ఎత్తు ,బరువును, ఐసిడియస్ అధికారులు ,మెడికల్ అధికారుల పర్యవేక్షణలో చూశారు. ఈ కార్యక్రమంలో డా .వందన, సెక్టార్ సూపర్ వైజర్ కందుకూరి మంగమ్మ, ఎంఎల్ పిహెచ్ అధికారి స్వరూపరాణి, అంగన్వాడీ టీచర్ జ్యోతి, ప్రపుల్లారాణి, ఫరీద, అరుణ ఆయా యాదమ్మ ఆశా వర్కర్ దానమ్మ లబ్ధిదారులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గాంధీజీలో పర్యావరణం శుభ్రత పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చండూరు

స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం చండూరు మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్2 వరకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా నిర్వహించిన స్వచ్ఛ తెలంగాణ-స్వచ్ఛ కార్యక్రమంలో విద్యార్థులకు పర్యావరణం ...పరిశుభ్రత పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు విద్యార్థుల చేత స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఎస్ స్వచ్ఛత హి సేవా అక్షర ఆకారంలో విద్యార్థుల ప్రదర్శించిన మానవహారం విద్యార్థులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ యం.అరవింద్ రెడ్డి, వార్డు అధికారులు పూర్ణ చంద్రరావు,బిక్షం,బిల్ కలెక్టర్ మహేష్, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, కందుల కృష్ణయ్య,పులిపాటి రాధిక, విజయకుమారి, చంద్రశేఖర్, గణేష్, యాదయ్య, యాదగిరి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.